సూర్య
17వ వసంతంలోకి
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 10 ఫిబ్రవరి 2024 | పేజీలు 14

జగనన్న పాలవెల్లువ కింద

# ప్రతిష్టాత్మకంగా పాల సేకరణ



- గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి పాలఉత్పత్తిదారులకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
జగనన్న పాలవెల్లువ కార్యక్రమం కింద పాల సేకరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం రూరల్ పరిధిలోని రాచానపల్లి, బుక్కరాయసముద్రం మండలంలోని కొర్రపాడు-2 (బోడిగానిదొడ్డి) గ్రామం వద్దనున్న జగనన్న పాలవెల్లువ, మహిళా డైరీ సహకార సంఘాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, తదితరులు పాల్గొన్నారు.ముందుగా

మిగతా 03 ▸▸

# అవినీతికి అడ్డా..!



ఎవరు ప్రశ్నిస్తారో..
**చేసిన తప్పులకు సహకరిస్తారో.. అలాంటి వారిని ముందే పసిగడతారు.గుట్టు చప్పుడు కాకుండా వారి పనులను చక్కబెడుతున్నారు. సామాన్యులు వెళ్తే వారి పరిస్థితి అగోమ్య గోచరమే. అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ ఆ కార్యాలయంలో పనులు జరగవు. దళారీ ద్వారా సిబ్బందిని సంప్రదిస్తే ముందుగా ఓ రేటును నిర్ణయిస్తారు. అడ్వాన్స్ రూపంలో తీసుకొని చకచకా పనులు చేసేస్తారు. తీసుకొన్నడబ్బును బాగాలుగా విభజించి దర్జాగా పంచి పెట్టుకొంటారు.**

అనంతపురం, మేజర్న్యూస్

## కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## పైసా ఇస్తేనే ముందుకు ఫైల్

- పైసా ఇవ్వనిదే ఫైల్ కదలదు
- దళారులదే రాజ్యం
- ప్రతి రోజు లక్షల్లో వసూలు
- కార్యాలయంలో అవినీతి రాజ్యం
- ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ కరువు

లేకుంటే అడ్డమైన నిబంధనలతో పక్కన పడేస్తారు. గంపెడు ఆశలతో సుదూర ప్రాంతాల నుండి కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా కనుకరించే నాథుడే కరువయ్యారు. ప్రతి రోజూ వ్యాపార కేంద్రంగా కార్యాలయాన్ని మార్చేసి లక్షల్లో వసూలు చేసుకొని, దర్జాగా చెలామణి అవుతున్న ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షణ కరువవడంతో ఇష్టానుసారంగా అవినీతి, అక్రమాలకు కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిలయంగా మారిందన్న ఆరోపణలు పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. కార్యాలయంలో కింద స్థాయి సిబ్బంది ఏమాత్రం బాధ్యత లేకుండా కార్యాలయంలోనే డబ్బులు తీసుకొంటూ అడ్డంగా దొరికిన ఘటనలు కొక్కోలు. అధికారి సంపూర్ణ సహకారం ఉండడంతో

మిగతా 04 ▸▸



నులి పురుగుల నిర్మూలనకు

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**
"జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము"సందర్భంగా కె.యస్.ఆర్ ప్రభుత్వ బాలికల కళాశాల లో జెడ్పీ చైర్మన్ బోయ.గిరిజమ్మ, ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేసి కళాశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇచ్చి నమిలి చప్పరించి మ్రింగించారు. అంతకుముందు మాట్లాడుతూ 01 నుండీ 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మిగ్రా. మరియు 03 నుండీ 19 సంవత్సరాలలోపు పిల్లలకు "ఆల్బెండజోల్" 400 మిగ్రా.పూర్తి మాత్ర మధ్యాహ్న భోజనం తరువాత వేస్కోవాలని సూచించారు. మరియు నగర పాలక సంస్థ మేయర్ మొహమ్మద్ వసీం సలీం మాట్లాడుతూ పిల్లలకు శారీరిక ఎదుగుదలకు ప్రభుత్వం డైలీ మెనూ ఏర్పాటు చేసి అన్ని విద్యాలయాల్లో ఫుడ్ డైలీ ఫుడ్ మెనూ ఏర్పాటు చేసి అమలు చేస్తున్నది. అలాగే రక్తహీనత నివారించడానికి ఐరన్ టాబ్లెట్స్ పోషకాహార నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఇచ్చి పిల్లల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది అన్నారు. నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినము"ప్రాముఖ్యత వ్యక్తిగత పరిశుభ్రత,(గోర్లు కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవడం ) కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం మరియు పచ్చదనం పర్యావరణం పరిసరాల పరిశుభ్రత "ఆరోగ్యవిద్య" వంటి అంశాలపై వివరించారు. మరియు విద్యార్థినులకు అల్బెండజోలె మాత్రలను స్వయంగా అందించారు.

మిగతా 03 ▸▸



తొలి ఓటు రాష్ట్ర భవిష్యత్ కోసం

# వేయండి

కొత్త ఓటర్లకు మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి

- ఈ ఐదేళ్లలో ఎక్కువగా నష్టపోయింది యువతనే
- మళ్లీ జగన్ వస్తే.. రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరు

04

ఎన్నికల విధులను

# సమర్థవంతంగా నిర్వహించండి

జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:**
త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై, ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, మరియు సహాయ

02

రానున్న ఎన్నికలలో సమిష్టిగా...

# పారదర్శకంగా పని చేద్దాం

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

ఇతర ప్రభుత్వ విభాగాలతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
రానున్న ఎన్నికలలో అన్ని ప్రభుత్వ విభాగాలు కలసి సమిష్టిగా, పారదర్శకంగా పని చేద్దామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఇతర ప్రభుత్వ విభాగాలతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఇప్పటి నుండే ఆయా విభాగాలకు కేటాయించిన మేరకు పని చేద్దామన్నారు.

02

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడాదుస్తుల వితరణ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడాదుస్తులు అవసరమై హెడ్మాస్టర్ మరియు పిడి ఏర్రిస్వామి స్పాన్సర్‌లను వెతుకుతుండగా, ఒక ఉపాధ్యాయుడు బద్దేనాయక్‌కు ఆ విషయం తెలియజేయగా పాటశాలలో అవసరం ఉన్న 40మంది విద్యార్థులకు తన సొంత నిధులతో 20వేల రూపాయల విలువ కలిగిన క్రీడా దుస్తులను ఇన్ఫినిటీ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ హెడ్ మాస్టర్ ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. క్రీడాదుస్తులు మా విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయి అని వ్యాయామ ఉపాధ్యాయుడు తెలియజేశారు. భవిష్యత్ లో జరిగే క్రీడల పోటీల్లో ఈ దుస్తులు ధరించి పాల్గొంటామని, అలాగే మంచి ప్రతిభ కనబరచి పోటీల్లో మెడల్స్ సాధిస్తామని విద్యార్థులు తెలిపారు. హెడ్ మాస్టర్, విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులందరూ కలిసి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్‌ను సత్కరించారు.

## కస్తూర్బా పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు, శుక్రవారం మధ్యాహ్నం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు జాతీయ నులి పురుగుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ నాగరత్నబాయి అధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపిడివో సుబ్బ రాజు, ఈ ఓ ఆర్ డిమాధవ రెడ్డి, ఎంఈఓ మల్లా రెడ్డి, హౌసింగ్ ఏ ఈ శివా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ఎఎన్ఎం రాధమ్మ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంను విధ్యార్థినిలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి కోరడమైనది. తదనంతరం అధికారులు పిల్లలందరికీ ఆల్బెండోజోల్ టాబ్లెట్స్ లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మండల అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి, బుదివర్తి, శ్రీరంగాపురం, గుండ్లపల్లి, రమనేపల్లి, నరసాపురం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను తహసిల్దార్ హరినాథ్ రావు, ఎంపీడీవో సుబ్బరాజు పరిశీలించడం జరిగింది మండల అధికారులు శుక్రవారం మధ్యాహ్నం నుండి సాయంత వరకు, బెలుగుప్ప మండలం లోని పోలింగ్ కేంద్రాలు ( 181, 182, 183, 184, 202, 203, 204, 205 ) నక్కల పల్లి, బూది వర్తి, శ్రీరంగాపురం, ఎన్ గుండ్ల పల్లి, రవినే పల్లి, నరసాపురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఉండ వలసిన కనీస సౌకర్యాలను అనగా ర్యాంపు, విద్యుత్ సరఫరా, మరుగు దొడ్లు, త్రాగు నీరు, ముఖ పత్రములు (ఎఎంఎఫ్) తదితర వాటిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దారు హరినాథ్ రావు, ఎంపిడిఓ సుబ్బ రాజు, ఈ ఓ ఆర్ డి మాధవ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హుస్సేన్ పీర, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గోనడం జరిగింది.

## వ్యక్తిపై రాయితో దాడి



తీవ్ర గాయాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరిక

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని కురు గుంటలో వ్యక్తిపై రాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గురు గుంటకు చెందిన బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రమణ అనే వ్యక్తి పై అతని సమీప బంధువు ఈశ్వర్ రాయితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపాడు. వ్యక్తిగత కారణాల నిమిత్తం తనను హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తాను చాకచక్యంగా తప్పించుకొని వచ్చానని అయితే తనపై రాయితో దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమైనట్లు బాధితుడు వెల్లడించాడు. తనకు అతనితో ప్రాణాపాయం ఉందని తనను రక్షించాలని కోరాడు. తీవ్ర గాయాల పాలైన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అన్బురాజన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఈ నెల 13,14,15, తేదీలలో జరుగునున్న యని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురంలోని ఆయన కార్యాలయంలో పోస్టర్లు విడుదల చేసిన అనంతరం గిరిజనుల్లో చైతన్యం రావాలని ప్రతి ఒక్క గిరిజన విద్యార్థులు యువత ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో స్థిరపడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం మరియు గిరిజన సంఘం నాయకులు ధనుంజయ నాయక్, గోపి నాయక్, మహేష్ నాయక్ రమేష్ నాయక్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసై, బెట్టింగులకు పాల్పడుతూ

## అధిక డబ్బు కావాలంటూ కట్టుకున్న భార్యకు చిత్రహింసలు

చివరకు భార్య, బిడ్డను హతమార్చి పరారైన భర్త

పలుమార్లు పంచాయతీ నిర్వహించి కాపురానికి పంపించినా...
చివరికి కాటికి పంపినామంటూ బోరున విలపించిన తల్లిదండ్రులు







**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో అతి దారుణంగా హత్యకు గురైన భార్య, కూతురు. భార్యను, కన్న కూతురిని అతి దారుణంగా హత్య చేసి భర్త పరారైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం చౌడేశ్వరి కాలనీలో నివాసం ఉంటున్న రామకృష్ణ, చంద్రావతి దంపతులు చేనేత మగ్గం నేస్తూ జీవనం సాగించేవారు. అయితే పెద్దవడుగూరు మండలం కిష్టపడు గ్రామానికి చెందిన రామకృష్ణకు యాడికి మండలానికి చెందిన చంద్రావతికి 8సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. వీరి సంసారం మూడు సంవత్సరాలు స్థాపిగానే సాగింది. రామకృష్ణ వ్యసనాలకు బానిసై బెట్టింగులకు పాల్పడుతూ అప్పులు చేసి తరచు భార్య చంద్రావతిని వేధిస్తుండడంతో తమ ఇంటికి వెళ్లి డబ్బులు తీసుకురమ్మని పలుమార్లు కొట్టి పంపించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. పెద్దమనుషులు పంచాయతీ చేసి మూడు సంవత్సరాల క్రితం యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలంలో ఒక నివాసాన్ని ఏర్పాటు చేసి వారికి సంసారాన్ని నిర్వహించారు. ఈ తరుణంలోనే రామకృష్ణకు అప్పులు ఎక్కువై ఒత్తిడి రావడంతో పాటు పలుమార్లు చంద్రావత్రిని చిత్రహింసలకు గురి చేసేవాడని చుట్టుపక్కల వారు తెలిపారు. వీరికి ఇద్దరు సంతానం కాగా పెద్ద కూతురు అమీషా స్కూల్ కు వెళ్లగా ఆరు నెలల కూతురు ఇంటిలో ఉండటంతో బుధవారం భార్యను మంచం పై ఉంచి కాళ్లు, చేతులు కట్టేసి ముఖంపై దిండు ఉంచి ఊపిరాడకుండా దారుణంగా హత్య చేశాడు. చిన్న కూతురుని కూడా ఆరు నెలల పసికందునకుండా 25 కేజీల బియ్యం ప్యాకెట్ ముక్కుపై ఉంచి ప్రాణాలు తీశాడు. ఈ దారుణ సంఘటన పలువురు కలిసి వేసింది. ఏది ఏమైనా వ్యసనాలకు బానిసైన రామకృష్ణ పలుమార్లు చంద్రావతి కుటుంబ సభ్యులు పంచాయతీ నిర్వహించి ప్రయోజనం లేకుండా పోయిందని చివరికి కన్న కూతుర్ని కాటికి పంపించుకున్నామంటూ బోరున విలపించిన సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ నాగార్జున రెడ్డి పరిశీలించి కేసు నమోదు చేసుకొని పరారీలో ఉన్న నిందితుడు కోసం గాలింపులు చర్యలు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాలను తాడపత్రి ఆసుపత్రికి తరలించినట్లు సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు.

## ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించండి

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మడకశిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి గౌరీ శంకర్రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొరపాటు జరిగిన తర్వాత సరిదిద్దుకోవడం కంటే ముందుగానే పూర్తిగా అర్థం చేసుకొని పొరపాట్లు జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధుల్లో అతి ప్రధానమైన బాధ్యత అన్నారు.రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా, లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని, వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.సరైన అవగాహన కలిగి ఉంటే కిందిస్థాయి ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారని, లేకుంటే పూర్తిస్థాయిలో పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించలేరన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకుని కిందిస్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. అందరూ భారత ఎన్నికల సంఘం అందించిన ఆర్వో హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు.న్యూస్ పేపర్లలో వచ్చిన వాటికి సంబంధించి పూర్తి వివరాలను సంబంధిత ఏఈఆర్వోల నుండి తెప్పించుకోవాలని, రాజకీయ పార్టీ నాయకులు అందజేసే ఫిర్యాదులను ఎలక్షన్ సెల్ డిప్యూటీ కలెక్టర్ తీసుకొని పరిశీలించాలన్నారు. ఈఆర్ఓ లు అందరు వారికి సంబంధించిన నియోజకవర్గం పరిధిలో రూట్లు ఒక్కసారి పరిశీలించుకోవాలని సూచించారు. ఏఈఆర్ఓ లు ప్రతి మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు వాటికి సంబందించిన రూట్లులో పోలింగ్ కేంద్రాలలో గల సౌకర్యాలను పరిశీలించి రిపోర్టును అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని యంఈఓ ల అందరితో సమావేశం నిర్వహించి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏమైనా పనులు పెండింగ్ లో ఉంటే దానికి సంబంధించి నిధులు మంజూరు చేసి ఫిబ్రవరి 21 కల్లా పనులు పూర్తి చేసి రిపోర్టును పంపించాలని యంపిడిఓ లను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా ఎక్కడైనా మిగిలిపోయి ఉంటే వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాలలో నెట్వర్క్ సమస్యలు ఉంటే వాటిని పరిశీలించాలని అక్కడ ఏ నెట్వర్క్ పనిచేస్తుందో వంటి వివరాలను అందజేయాలన్నారు. ఈఆర్ఓ లు అందరూ వారి పరిధిలో ఉన్న స్ట్రాంగ్ రూములను పరిశీలించాలని, ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన వివరాలను పంపించాలన్నారు. అనంతరం డిఆర్ఓ కొండయ్య పోలింగ్ విధులు, ఈవీఎంల పనితీరు, వినియోగం, వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన, బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఓటరు నొక్కే బ్లూ బటన్లు ముందస్తు పరిశీలన మొదలైన పోలింగ్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవీఎంలు అప్పగించాల్సిన రిసెప్షన్ సెంటర్ వరకు చేపట్టాల్సిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం చేసుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా సజావుగా పోలింగ్ నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎన్నికలు డిప్యూటీ తాహసిల్దారు, మండలాల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలలో సమిష్టిగా...

మొదటి పేజీ తరువాయి

ఈ సమా వేశంలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసులు, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెం డెంట్ మధుసూదన్, లీడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మురళీధర్, ఆదాయ పన్నుల శాఖ అసిస్టెంట్ కమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి, సెంట్రల్ ఎక్సైజ్ , స్టేట్ ఎక్సైజ్ కమీషనర్లు శ్రీమతి అనిత, శ్రీమతి సోనియతార, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథ చౌదరి, సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్ మరియు ఎస్బీఐ, యూనియన్, కెనరా, ఐడిబిఐ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 11న ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) అనంతపురం జిల్లా శాఖ జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం ఈనెల 11న అనంతపురంలోని సిపిఐ కార్యాలయంలో ఉదయం 9-30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సూర్యుడు, ఎన్ రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో అనంతపురం జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీ,మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్స్,జిల్లా కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

# అన్నదానంలో పాల్గొన్న ఏపీఐఐసీ ఛైర్మన్, సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ పట్టణంలోని నందు వెలిసిన శ్రీ చిక్కనేశ్వర్ స్వామి వారిని ఏపీఐఐసీ ఛైర్మన్, రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాఘమాసం అమావాస్య సందర్భంగా మారంపల్లి మారెన్న ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మెట్టు గోవింద రెడ్డి పాల్గొని, దగ్గరుండి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేందర్ రెడ్డి, కణేకల్ జెడ్పిటిసి డి.పద్మావతి, వైస్ ఎంపీపీ నీలావతి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, కణేకల్ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ టి. కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రగుంట కేశవరెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఎంద్రకాయల వంద్రప్ప, మారంపల్లి నాగరాజు, కణేకల్ క్రాస్ ప్రదీప్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్ర మోహన్, సచివాలయ కన్వీనర్ హనుమంతరావు, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, రామిరెడ్డి, సాదత్, వేమన్న, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలి



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని ఆ నియోజకవర్గ యువజన అధ్యక్షులు అనిల్ కుమార్ శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు సి సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరా రెడ్డి, మాజీ పిసిసి సాకే శైలజనాథ్ ఆశీస్సులతో పనిచేస్తున్నానని తెలిపారు. ఊరువాకిలి అనిల్‌కుమార్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షునిగా పనిచేస్తున్నాను. రాయదుర్గం నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయదలచుకున్నాను. నేను గతంలో అఖిల భారత విద్యార్థి సమైక్య . రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షుడిగా, కార్యదర్శి గా, జిల్లా స్థాయి లో పని చేశాను .విద్యార్థి దశ నుంచి విద్యార్థి ఉద్యమాల వైపు ఉన్నాను. నేను డిగ్రీ వరకు చదువుకున్నాను. 2019 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాను. అప్పటినుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాలు . మా రాయదుర్గం నియోజకవర్గం లో అనేక కార్యక్రమాలలో చేయడం జరిగింది. కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థత్వాన్ని స్వీకరించి. నాకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# వైసీపీ అరాచకాలు భరించలేక భారీగా టిడిపిలోకి చేరిక - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

### పట్టు కోల్పోతున్న వైసిపి, కాలువ గెలుపుకు వైసిపి కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీలోకి వలసలు

### 55కుటుంబాలు కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరిక



రాయదుర్గం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత నాలుగున్నర సంవత్సరాల నుండి ఆచకాలను చూస్తూ భరించలేక తెలుగుదేశం పార్టీలోకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వలసల బాట పట్టారు అని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. వైసిపి నియోజకవర్గంలోని వై పట్టు కోల్పోతూ, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు గెలుపుకు కరుడుగట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం టిడిపిని గెలిపించడానికి వైసీపీ పార్టీ నాయకులు వలస బాట పట్టారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ఆయత్తు పల్లి గ్రామం నుండి 25 కుటుంబాలు, పట్టణంలోని 20వార్డులో కామయ్య తోటకు చెందిన 40కుటుంబాలు, దాదాపుగా 55కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి టిడిపి కండువా కప్పి, వారిని సాధారణంగా పార్టీలోకి మాజీ మంత్రి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు ప్రసంగిస్తూ తెలుగుదేశం పార్టీకి రోజురోజుకు ప్రజాధరణ పెరుగుతుందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అరాచకాలు తట్టుకోలేక చాలామంది టిడిపిలోకి వలసలు వస్తున్నారని, వైసీపీ పాలనలో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు రావడంలేదని, పలు గ్రామాలలోని మహిళలు కాలువతో మొరపెట్టుకున్నారు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అన్నారు. రాష్ట్ర ప్రజలు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవాలని, రాయదుర్గంలో తనని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, 20 వార్డు ఇంచార్జ్ పై తోట మధు, పై తోట రామంజి, బీసీ సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గడ్డిపూడి మహబూబ్ బాషా, వేణు, వెంకటేశులు, బేకరీ తిప్పేస్వామి, ఎస్సీ సెల్ మల్లికార్జున, యువత వాల్మీకి అశోక్, దాసరి సత్తి, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మళ్ళీ సీఎం కావాలంటూ..

### 101 టెంకాయలు కొట్టిన మెట్టు విశ్వనాథ్

### వైసీపీ అధికారంలోకి రావాలని మురిడి ఆంజనేయునికి ప్రత్యేక పూజలు - వైసీపీ మండల కన్వీనర్ వన్నూరు స్వామి



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలంటూ మెట్టు విశ్వనాధ్ రెడ్డి మురిడి ఆంజనేయ స్వామికి 101 టెంకాయను కొట్టి మొక్కును తీర్చుకున్నారు. అలాగే వైసీపీ మండల కన్వీనర్ వన్నూరు స్వామి మూలవిరాట్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మండల పరిధిలోని మురిడి గ్రామంలో పద్మనాభ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తూ, మురిడి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రాయదుర్గం ఇంచార్జ్ మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ ర్యాలీలో పాల్గొని మురిడి ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మెట్టు విశ్వనాథరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరొకసారి పట్టం కట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని, ఆయన అన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొని గుడి ఆంజనేయ స్వామి కు ప్రత్యేక పూజలు నిర్వహించి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరు స్వామి, వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, జాజురకల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ భోజరాజు నాయక్, తొండ వెంకటేశులు, మురుడి ఆంజనేయస్వామి మాజీ ధర్మకర్త పద్మనాభ రెడ్డి మురడి సర్పంచ్ గంగన్న వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నారా మోహన్ రెడ్డి తల్లికి నివాళులర్పించిన...

### ఏపీఐసీసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హనుమా పురం వైఎస్ఆర్సిపి నాయకులు నారా మోహన్ రెడ్డి మాతృ మూర్తి మరణించిన సమాచారం తెలుసుకున్న రాయదుర్గం వైసీపీ ఇన్చార్జ్, ఏపీ ఐసీసీ ఛైర్మన్ మెట్టు గోవింద్ రెడ్డి నారా మోహన్ రెడ్డి స్వగ్రామానికి వెళ్లి తన తల్లి నారా వనక్క పార్తివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మోహన్ రెడ్డి కుటుంబానికి పార్టీ, నేను అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం అనుమాపురం సర్పంచ్ బండి రాజు పాల్గొన్నారు.

# నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణి

మొదటి పేజీ తరువాయి

కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను వివరించారు. మరియు శ్రీదేవి మాట్లాడుతూ శారీరక మరియు మానసిక ఎదుగుదలకు ఆరోగ్యం చాలా ప్రాముఖ్యమైనది ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా,ఈ .బి.దేవి అనంతపురం జిల్లా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు మరియు బడి బయట ఉన్న ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసున్న బాల బాలికలకు ఉచితంగా ప్రభుత్వం ఆల్బెండజోల్ టాబ్లెట్ ఈ ప్రోగ్రాం ద్వారా అందిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ జి నారాయణస్వామి ప్రోగ్రాం ఆఫీసర్ రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం, డాక్టర్ శ్రీదేవి ఐసిడిఎస్ పిడి,కళాశాల ప్రిన్సిపల్ నాగరత్నమ్మ అనంతపురం నగరపాలక సంస్థ కార్పొరేటర్ సైఫుల్ల, డిఇఐసి మేనేజర్ రజిత మరియు స్టాఫ్ అలాగే ఆది మూర్తి నగర్ మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది మరియు నగరపాలక సంస్థ ఏఎస్ఓ ప్రవీణ్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న గుండెకు పెద్ద కష్టం..

### ఆర్థిక సాయం కోసం ఎదురు చూపు

### చిన్నారి లిఖితకి ప్రాణం పోద్దాము.. చేతనైనా సాయం చేద్దాము



అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ : ఆడిపాడే వయసులో ఆ చిట్టి గుం డెకు పెద్ద కష్టమే వచ్చింది. అందుకు రూ.10 లక్షలకుపైగా ఖర్చవుతుందని డాక్టర్లు చె బుతున్నారు. కానీ.. నిరుపేద తల్లిదండ్రులు వద్ద అంత స్తోమత లేదు.ఆత్మకూరు మండలం పల్లి గ్రామానికి చెందిన లిఖిత ఆరో తరగతి చదువుతున్నది వీరి తల్లిదండ్రులు కూలినాలు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. లిఖిత కొన్ని సంవత్సరాలుగా గుండె జబ్బుతో బాధపడుతూ ఉందినీ. ఆర్థిక ఇబ్బందుల వలన కనీసం వైద్యం చేయించుకునే పరిస్థితిలో కూడా ఆ కుటుంబనికి లేదు. విషయం తెలుసుకున్న సామాజిక వేత్త పర్యావరణ ప్రేమికుడు డిస్కవరీ అనిల్ కుమార్ నిచ్చారు. శుక్రవారం నాడు ఆయన కుటుంబాన్ని కలిసి పరామర్శించారు.ఈ చిన్నారికి మన ఊరి పాపకు మనమందరం చేయిచేయి కలిపి ప్రాణం పోద్దాం రండి అని అన్నారు. సుమారు 10 లక్షల వరకు ఇందుకు ఖర్చు అవుతుందనీ చాలామందికి సాయం చేయాలని ఉన్నా చేయలేని పరిస్థితి అని అటువంటివారు కనీసం దీని గురించి పదిమందికి తెలియ జేద్దామని. డిస్కవరీ అనిల్ కుమార్ తెలియజేశారు. సాయం చేసే వారు ఫోనేపే :9381235503 నెంబర్ చేసి లిఖిత ప్రాణాన్ని కాపడుద్దాం అని డిస్కవరీ అనిల్ కుమార్ మనవి చేశారు.

# జగనన్న పాల వెల్లువ కింద ప్రతిష్టాత్మకంగా పాల సేకరణ

మొదటి పేజీ తరువాయి

అనంతపురం రూరల్ పరిధిలోని రాచానపల్లి గ్రామం వద్దనున్న జగనన్న పాలవెల్లువ, మహిళా డైరీ సహకార సంఘంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13, 14 వ తేదీల్లో జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఈనెల 13వ తేదీలోపు కేటాయించిన పనులను పూర్తి చేయాలన్నారు. పాల సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతిష్టాత్మకంగా పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎంపిడిఓ, వెటర్నరీ డాక్టర్, రూట్ ఇన్చార్జి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ తదితరులు పాల ఉత్పత్తిదారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని, అమూల్ కు పాలు పోయడం ద్వారా లీటర్ కు అయిదు రూపాయలు అదనంగా వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేయాలన్నారు. బిఎంసియుకి విద్యుత్ సరఫరా మూడు రోజుల్లోపు అందించాలన్నారు. పాల రవాణాకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పాల సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం బికేఎస్ మండలంలోని కొర్రపాడు-2 (బోడిగానిదొడ్డి) గ్రామం వద్దనున్న జగనన్న పాలవెల్లువ, మహిళా డైరీ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారా అనేది పరిశీలించాలన్నారు. ఈ డైరీ పరిధిలోని ఏఎంసీయూలను తనిఖీ చేయాలని, అక్కడ సిబ్బందికి పాల సేకరణపై శిక్షణ ఇవ్వాలన్నారు. గ్రామాల వారీగా పాల ఉత్పత్తిదారులకు రీఓరింటేషన్ ఇవ్వాలని, పాలు పోయడం ద్వారా వచ్చే లాభాల వివరాలు తెలపాలన్నారు. ఈ విషయమై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. నిర్దేశించిన సమయంలోగా ఎలాంటి పనులు పెండింగ్ ఉంచకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పాల సేకరణకు అనుకూలంగా ఉందా లేదా, పాలు పట్టే కేంద్రాలు ఏర్పాటు చేశారా లేదా, సెక్రటరీ గుర్తింపు, ఎక్విప్మెంట్ ఏర్పాటు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీ.వెంకటేష్, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, డిసిఓ ప్రభాకర్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, డైరీ మేనేజర్ నారాయణమ్మ, పీఆర్ ఎస్ఈ, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, రాచానపల్లి సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ గౌస్, పంచాయతి సెక్రటరీ రామకృష్ణ, బోడిగానిదొడ్డి ఉప సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బైక్ రేసింగ్ విన్యాసాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ గౌస్



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఎవరైనా యువత బైక్ రేసింగ్ మరియు బైకు విన్యాసాలు చేసేటువంటి యువకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గౌస్ పేర్కొన్నారు .అలాగే ట్రాఫిక్ అంతరాయం కలిగించిన తమ వాహనాలకు అన్ని రికార్డులు తప్పనిసరిగా వాహనం నందు ఉంచుకోవాలని లేనియెడల అలాంటి వాహనాలను చలానాలు విధించబడడం జరుగుతుందని ఎస్ఐ గౌస్ తెలిపారు.

## ఎంటెక్ రెగ్యులర్, సెమిస్టర్ ఫలితాలు విడుదల



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్** : అనంతపురము జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో జనవరి– 2024 లో నిర్వహించిన ఎంటెక్ మూడవ సెమిస్టర్ (అర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్. వి. సత్యనారాయణ శుక్రవారం విడుదల చేశారు. విద్యార్థులు వారి పరీక్ష పలితాల కోసం కళాశాల అకాడిమిక్ సెక్షన్ ను సంప్రదించాలని ప్రినిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, డిప్యూటి కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్స్ డాక్టర్ డి. విష్ణు వర్ధన్, హెచ్ఓడి లు డాక్టర్ కె. యఫ్. భారతి, డాక్టర్ యం. రామశేఖరరెడ్డి, డాక్టర్ దిలీప్‌కుమార్, డాక్టర్ జి. మమత, అజిత పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన తాడిపత్రిలోని భగవాన్ రమణ మహర్షి అనాధ పాఠశాల పిల్లలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ను శుక్రవారం తాడిపత్రిలోని భగవాన్ రమణ మహర్షి అనాధ పాఠశాల పిల్లలు కలిశారు. ఏడుగురు విద్యార్థులు 750 కిలో మీటర్ల స్కేటింగ్ నాన్ స్టాప్ రోడ్ రిలే మార్థన్ ఈనెల 12 వ తేదీన ప్రారంభించి మూడ్రోజుల పాటు చేయబోతున్నామని పాఠశాల నిర్వాహకులు కోరారు. స్కేటింగ్ లో ప్రపంచ రికార్డు సాధించడానికి ప్రయత్నిస్తున్నామని కోచ్ మధు ఎస్పీ కి తెలియజేశారు.

## ఎఫ్ఎన్ఓ,ఎంఎన్ఓ,ల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ కి వినతిపత్రం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : అనంతపురం ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ నందు పనిచేస్తున్న ఎం.ఎన్.ఓ, ఎఫ్.ఎన్.ఓల సమస్యలు పరిష్కరించాలని, శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర రెండవ పట్టణ కార్యదర్శి ముర్తుజా, సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, పాల్గొని వారు మాట్లాడుతూ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న 80 మంది ఎంఎన్ఓ ఎఫ్ఎన్ఓ, లకు నేటికీ మూడు సంవత్సరాలు అవుతున్న ఈఎస్ఐ కార్డులో ఇవ్వలేదని, వారి వేతనాలలో మాత్రం ఈఎస్ఐ కోసం కార్మికులు చెల్లించాల్సిన మొత్తాన్ని కటింగ్ చేసుకుంటున్నారని, అదే రకంగా వారు జాయినింగ్ అయినప్పటినుండి,ఆరు నెలలు ఈపీఎఫ్ అమౌంటు వారి వ్యక్తిగత ఖాతాలలో జమ కాలేదని, వారికి ఇప్పుడు ఇస్తున్న క్యాజువల్ లీవ్ లతోపాటు మరికొన్ని అదనంగా ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వీరికి వచ్చే ఇన్సెంటివ్స్ సక్రమంగా చెల్లించడం లేదని, వారు చేయాల్సిన పని కాకుండా వేరే పనులు అప్పజెప్తూ ఒత్తిడి పెంచుతున్నారని, చెప్పిన పని చేయకపోతే వేతనాలలో కోతలు పెడుతున్నారని, పై స్థాయి అధికారులు వీరిని అగౌరవపరుస్తున్నారని, ప్రభుత్వం వీరందరినీ తక్షణమే ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి పర్మినెంట్ చేయాలని, కోరారు.. ఈ కార్యక్రమంలో, ఎమ్.ఎన్.ఓ,, ఎఫ్.ఎన్.ఓ ల సంఘం,అధ్యక్షులు కుమార్,కోశాధికారి అనిలా, నాయకులు సులోచనమ్మ,, ఆరిఫ్, భాష, రామాంజనేయులు, మౌలా తదితరులు పాల్గొన్నారు.

## 'అలజడి' మూవీ షూటింగ్ ప్రారంభం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : పట్టణంలోని గుత్తి రోడ్డు ఎఫ్‌సిఐ గోడం ఎదురుగా ఉన్న క్రీస్తు సంఘం చర్చిలో శృతి క్రియేషన్స్ బ్యానర్ పై చిన్న ఓబులేసు, రాధమ్మ నిర్మిస్తున్నటువంటి చిత్రం అలజడి మూవీ షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బిషప్ జి సురేష్ బాబు ప్రార్థన చేసి ఆశీర్వాదాన్ని అందించారు. అలాగే సినిమా క్లాప్ కొట్టి ప్రారంభించారు. పాస్టర్ ఎంసి కుమార్ ప్రార్థించగా జె ఎస్ రాజు పాస్టర్ కెమెరా ఆన్ చేశారు. మూవీ డైరెక్టర్ సురేష్ మంచాల మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే విధంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. అలాగే ఈ చిత్రంలో కేవి నట బ్రహ్మ విభిన్నమైన పాత్రలో నటిస్తున్నాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ నాని వినయ్, కెమెరామెన్ డాని లారెన్స్, కెవి నట బ్రహ్మ, నాగరాజు మొబైల్ సురేష్, శ్రీనివాసులు, పీరా, నవీన్, అఖిలభారత యువత చిరంజీవి ఫ్యాన్స్ రాష్ట్ర కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి అడ్డా.. కదిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

మొదటి పేజీ తరువాయి

ఇంకేముందులే అన్న ఉద్దేశ్యంతో ఉదయం 8 గంటలకే కార్యాలయంకు చేరుకొని ముందస్తుగా జాబితాను సిద్ధం చేసుకొని, ఆ జాబితా ప్రకారం దళారులను పంపి వారి నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల మున్సిపాల్టీకి చెందిన ఓ వ్యక్తి రిజిస్టేషన్ కోసం కార్యాలయానికి వస్తే ఫైల్ పరిశీలించి అధికారులు అన్నీ సక్రమంగాఉన్నప్పటికీ పక్కన పెట్టేశారు. వయసు రిత్యా పెద్దవాడైన కనీసం కనికరం లేకుండా ఆ వృద్ధుడి నుండి రూ. 1.20 లక్షలు తీసుకొన్నట్లు బహిరంగం గా తీసుకొన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రూరల్ మండలపరిధిలోని ఓ పంచాయతీ పక్కనే లేఔట్లు ఇద్దరు ప్రజా ప్రతినిధులు కలిసి వేయగా, వారి వద్దనుండి రూ. 5లక్షలు డిమాండ్ చేయగా, రూ. 2లక్షలు తీసుకొన్నారు. మరో రూ. 3 లక్షలు అడగగా పూర్తి స్థాయిలో పనులు అయిన వెంటనే ఇస్తామని ఆ ప్రజానిధి భర్త తగేసి చెప్పినట్లు సమాచారం. పట్టణానికి సమీపాన రియాల్టర్ కొందరి వద్ద కార్యాలయ అధికారి ఆదేశాల మేరకు డబ్బులు వసూలు చేసి ఆ మొత్తాన్ని బాయ్స్ కాలేజ్ గ్రౌండ్‌లో పంపకాలు జరిగినట్లు సమాచారం. అమడగూరు మండలంలో ఓ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని వారసత్వంగా వచ్చిన భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా అనంతపురం జాతీయ రహదారి ప్రక్కనే వివాదాస్పదమైన స్థలంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తెలుస్తున్నది. స్లాట్ బుక్ చేసుకొంటే ఒక రేటు...లేకుంటే రెట్టింపు ధర వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఈసీ, పాత నకలు తదితర పనుల కోసం వచ్చిన వారి వద్దనుండి కూడా అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### గుట్టు చప్పుడు కాకుండా పైసా వసూల్ !

అడ్డమైన నిబంధనల సాకు చూపి గుట్టు చప్పుడు కాకుండా ప్రతి రోజూ కార్యాలయంలో పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ కార్యాలయానికి వెళితే పైసా వసూల్ చేస్తున్నారన్న విమర్శలు గుప్పు మంటున్నాయి. పెద్ద పెద్ద కోటీశ్వరులు గాండ్లపెంట, ఎన్‌పీ కుంట మండలాల్లో వందల ఎకరాలు కొనుగోలు చేశారు. ఒక్కో ఎకరానికి లంచంగా రూ.3వేలు తీసుకొన్నారని విశ్వసనీయ సమాచారం. ఓ భూస్వామి వద్ద లక్షల్లో ముడుపులు తీసుకొని పనులు చక్కబెట్టారు. రోజూ కార్యాలయం చుట్టూ తిరగలేక నాలుగు రోజుల పని ఒకే రోజులో జరిగేటట్టు ఒప్పందం చేసుకొని లక్షలు వసూలు చేశారని సమాచారం. అప్పులు చేసి, కాయకష్టం చేసి పట్టణంలో సొంతిల్లు ఉండాలన్న ఆశతో, రెండు, మూడు సెంట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కార్యాలయం తలుపు తడితే కనికరం లేని అధికారులు, సిబ్బంది వారిని కూడా వదలకుండా వేలల్లో వసూలు చేస్తున్నారని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. ఇలా కార్యాలయంలో ప్రతి రోజూ ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి దందాకు పాల్పడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

### ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు

ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవడంతో కదిరి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అధికారుల ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతున్న కన్నెత్తి చూడకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్‌చేస్తున్నారు.

## తొలి ఓటు రాష్ట్ర భవిష్యత్ కోసం వేయండి

మొదటి పేజీ తరువాయి



రాప్తాడు, మేజర్ న్యూస్: కొత్తగా ఓటు హక్కు పొందిన వారు.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్ కోసం ఓటు వేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలో వివిధ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుత రాజకీయాలపై విద్యార్థులు ఏమంటున్నారన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్లకు సునీత కొన్ని సూచనలు చేశారు. మీరంతా ఓటు హక్కు వియోగించుకోవడం ఎంత ముఖ్యమో.. ఆ ఓటు రాష్ట్ర భవిష్యత్ కోసం ఉపయోగపడేలా చూసుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో మీరంతా చూశారని.. మరోసారి వైసీపీ వస్తే.. ఇంకా దారుణమైన పరిస్థితులు చూస్తారన్నారు. ఈ ఐదేళ్లలో జిల్లాకు ఒక్క పరిశ్రమైనా వచ్చిందా.. ఒక్కరికైనా ఉద్యోగాలు కల్పించారా అని ప్రశ్నించారు. కేవలం సచివాలయాల ద్వారా ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం తప్ప.. వేలాది మంది యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వెళ్తుంటే ఏం సమాధానం చెబుతారన్నారు. అదే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దేశంలోనే అత్యంత పెద్ద ఆటో మొబైల్ సంస్థ కియా వచ్చిందన్నారు. దాని ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనుబంధంగా ఎన్నో కంపెనీలు వచ్చాయన్నారు. ఇంకా పరిశ్రమలు వచ్చేవని.. కానీ వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు అవి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్ ఉంటుందని.. ఆయన యువతకు ఏం చేయాలన్న దానిపై ఒక ప్రణాళికతో ఉన్నారన్నారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోలో కూడా యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన మీద స్పష్టమైన హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. యువతంతా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని సునీత విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధిలో అలుపెరగని బాటసారి మన చంద్రబాబు

### తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రజలు సంసిద్ధం : జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్** : అభివృద్ధిలో అలుపెరగని బాటసారి మన చంద్రబాబుఅని తాడిపత్రి నియోజవర్గం పరిధిలోని పెద్దపప్పూరు మండల కేంద్రంలో నరసాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ కార్యకర్తలతో కలిసిగ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ పర్యటించారు. టిడిపి మేనిఫెస్టోని అంశాలను ప్రజలకు వివరించడమే భవిష్యత్తుకు గ్యారెంటీ ముఖ్య ఉద్దేశ్యంగా. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రకటించిన వాగ్దానాలను మహిళలకు, ప్రజలకు వివరించారు. తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పేరుతో ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సం "లు నిండిన మహిళలకు ప్రతీ నెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతీ ఇంట్లో పిల్లలు ఎంత మంది చదువుతున్నా వారందరికీ ప్రతీ యేటా రూ. 15 వేల రూపాయలు, దీపం పథకం ద్వారా యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుతుందని మహిళకు వివరించారు.

ఆదే విధంగా అన్నదాత పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రూ. 20 వేలు ఆర్థిక సహాయం, యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతీ నెల రూ. 3వేల రూపాయలు, రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు, ఇంటింటికి మంచి నీరు పథకం ద్వారా ప్రతీ ఇంటికి ఉచిత రక్షిత మంచినీటి కనెక్షన్, బీసిలకు రక్షణ చట్టం, పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పూర్ టూ రిచ్ వంటి పథకాల గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల పై భారం మోపుతూ పాలన చేస్తుంది తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించటం, ఉపాధి కల్పించటం తద్వారా సంక్షేమం అందించటం ఒక్క చంద్రన్నతోనే సాధ్యం అని రాష్ట్రంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.అలాగే దేశ రాజకీయాల్లో ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి మన నారా చంద్రబాబు అని అలాగే అన్ని వర్గాల అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. రాబోయే ఎలక్షన్ లో గ్రామల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు టిడిపి కార్యకర్తలు, జెసి అభిమానులు, జనసేన నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరంలో కిడ్నాప్ కలకలం

- కోట్ల విలువైన భూమిని కాజేసేందుకు వైసీపీ నాయకుల పన్నాగం
- భూ యజమానిని కిడ్నాప్ చేసిన వైనం
- ధర్మవరంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు యత్నం
- బంధువులు గుర్తించి డయల్ 100కు ఫిర్యాదు
- ధర్మవరం పోలీసులు రంగంలోకి దిగి కాపాడిన వైనం
- రిజిస్ట్రేషన్ ను అడ్డుకుని కిడ్నాపర్ల చెరనుంచి బంధువులకు అప్పచెప్పిన వైనం
- ఊపిరిపీల్చుకున్న పోలీసులు, బంధువులు

**ధర్మవరం మేజర్ న్యూస్ :** కోట్లలో విలువ చేసే ఆ భూమిపై అధికార వైసీపీ నేతల కన్నుపడింది. ఎలాగైనా దానిని దక్కించుకుని సొమ్ముచేసుకోవాలని వారుఅనుకున్నట్టు ఉన్నారు.ఆ భూమి యజమాని నిస్సాయతను ఆసరాగ చేసుకున్నకొందరు వైసీపీ నాయకులు కిడ్నాప్కు పక్కాగా ప్లాన్ వేశారు.కుటుంబ సభ్యులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తున్న పెద్దప్పయ్య దళిత వ్యక్తిని కొందరు వైసీపీ కబ్జా కోరులు టార్గెట్ చేశారు. ధర్మవరంలో ఉన్నట్టు తెలుసుకున్న వారు శుక్రవారం ప్రత్యేక వాహనంలో వచ్చి అతన్ని కిడ్నాప్ చేశారు. ముందస్తు పథకం ప్రకారం తమ చెరలో



ఉంచుకున్నబాధితున్ని రిజిస్ట్రేషన్ కార్యలయానికి తీసుకెళ్లి దౌర్జన్యంగా ఆ విలువైన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న పెద్దప్పయ్య బంధువులు డయల్ 100కు ఫోన్చేయడంతో వారి ద్వారా ధర్మవరం పోలీసులకు సమాచారం అందిం చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగి కిడ్నాపర్ల చెర నుంచి పెద్దప్పయ్యను రక్షించడంతోపాటు భూమి రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకుని అతన్ని బంధువులకు అప్పగించినట్టు సమాచారం.

**వివరాల మేరకు :**

బత్తలపల్లి మం డలం గంటాపురంగ్రామానికి చెందిన అక్కిం లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు.ఇటీవల తండ్రితోపాటు చిన్న కుమారుడు మృతిచెందాడు. అయితే వారి కుటుంబానికి సంబంధించిన 1.05 ఎకరాల భూమి ఉండగా ఉన్న ఒక్కకుమారుడు పెద్దప్పయ్యకు అనువంశికంగా దక్కుతుంది. ఆ భూమి కూడా బత బిలపల్లి నుంచి చెన్నైహైవే టోల్గేట్కు అనుకుని ఉండటంతో ఆ భూమి విలువ భారీగా పలుకుతోంది. దాదాపు రూ.4 నుంచి 5కోట్ల వరకు ఉండచ్చని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

అయితే పెద్దప్పయ్య స్థానికంగా ఉండకుండా వివిధప్రాంతాలలో ఉంటూ కాలం నెట్టుకొస్తున్నారు. ఇదే అదునుగా బావించిన కొందరు వైసీపీ కబ్జాకోరులు విలువైన భూమిని ఎలాగైనా దక్కించుకోవాలని పన్నాగంపన్నారు. పెద్దప్పయ్య తండ్రి లక్ష్మయ్య ఆ భూమిని తమకు రాసిచ్చినట్టుగా పత్రాలు కూడా సృష్టించుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఎలాగైనా పెద్దప్పయ్యను పట్టుకుని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కోట్లలో సొమ్ము చేసుకోవచ్చని ఆశించారు. ముం దస్తుగా రిజిస్ట్రేషన్కు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకుని కిడ్నాప్చేసినట్టుగా తెలుస్తోంది.ఈ క్రమంలోధర్మవరంలో పెద్దప్పయ్య ఉన్న విషయం తెలుసుకుని ముం దస్తుగా రిజిస్ట్రేషన్కు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకుని కిడ్నాప్చసినట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోధర్మవరంలో పెద్దప్పయ్య ఉన్న విషయం తెలుసుకుని ప్రత్యేక వాహనంలో వచ్చి కిడ్నాప్చసి నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్లినట్టు తెలిసింది. అయితే వ్యవహారం కొనసాగుతుండగానే విషయం బంధువులకు తెలియడంతో వారు పోలీసులకు సమాచారం ఇవ్వడం, అప్రమత బిమైన పోలీసులు అక్కడికి వెళ్లి పెద్దప్పయ్యను రక్షించి భూమి రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకున్నట్లు తెలిసింది. అయితే ఈ కిడ్నాన్ వ్యవహారంలో పెద్దప్పయ్య తీసుకెళ్లినట్టు తెలిసింది. అయితే వ్యవహారం కొనసాగుతుండగానే విషయం బంధువులకు తెలియడంతో వారు పోలీసులకు సమాచారం ఇవ్వడం, అప్రమత బిమైన పోలీసులు అక్కడికి వెళ్లి పెద్దప్పయ్యను రక్షించి భూమి రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకున్నట్టు తెలిసింది. అయితే ఈ కిడ్నాన్ వ్యవహారంలో పెద్దప్పయ్య ఎక్కడున్నారన్న విషయం ఖచ్చితమైన సమాదానం పోలీసులు ఇవ్వలేదు. కిడ్నాపర్లపై కేసు నమోదు చేస్తారా లేదా అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి కేసును నీరుగారుస్తారా అనే అనుమానాలు పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి.కానీ కిడ్నాప్కు గురైన వ్యక్తి రక్షించారని చెబుతున్నప్పటికి పెద్దప్పయ్యను బంధువులకు అప్పచెప్పారా లేదా పోలీసుల ఆదీనంలో ఉన్నారా అన్నవిషయం కూడా బహిర్గతం కావాల్సి ఉంది.

## 407వాహనం బోల్తా డ్రైవర్ మృతి..

**సీఐ యతీంద్ర**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాళ్ల అనంతపురం క్రాస్ సమీపానగల జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం 407వాహనం బోల్తా పడ్డ సంఘటనలో వాహన డ్రైవర్ వై నరసింహులు (23) తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ యతీంద్రా తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నంబుల పూలకుంట మండలం మండెం వారిపల్లి కి చెందిన నరసింహులు ధర్మ వరం పట్టణానికి చెందిన బొలెరో వాహ న డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడని, శుక్ర వారం వాహన పని పైన కదిరిలోని ఆర్టీవో కార్యాలయానికి వెళ్లి తిరిగి ధర్మవరం వెళుతుండగా రాళ్ల అనంతపురం క్రాస్ సమీపాన జాతీయ రహదారి పై గల డివైడను ఢీకొని వాహనం అదుపుతప్పి బోల్తాపడగా ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు పాలై నరసింహులు అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఇతను అవివాహి తుడు అన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

## మోసపూరిత ప్రభుత్వాన్ని పారద్రోలుదాం

**- టీడిపి నాయకులు**



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :**రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వంనీ రాబోవు ఎన్నికల్లో పారద్రో లు దాం అని కదిరి నియో జకవర్గ టిడిపి నాయ కులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రములోని స్థానిక గీతా మందిరం వద్ద కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అదే శాలు మేరకు నిర్వ హించిన జయహో బిసి సదస్సు నిర్వహిం చారు. మండల నాయ కులు పూలమాలలు వేసి ఘనంగా సన్మా నించారు. మొదటగా కన్వీనర్ రాజశేఖర్ చేతులు మీదుగా దివంగత నేత ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. యువ నాయకులు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలుకుసంక్షేమ పథకాలు అందిస్తున్నా మని లేనిపోని కబుర్లు చెప్తూ మోసం చేస్తు న్నారని. అబద్దపు హామీ లో ఒక్క అవకా శం ఇవ్వండి అంటూ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారనీ, రాబో వు ఎన్నికల్లో ఓటు రూపములో అధికార వైసీపికు బుద్ధి చెప్పా లన్నారు. మైనార్టీ నాయకురాలు పర్వీన్ భాను మాట్లాడుతూ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అబివృద్ధి వైపూ నడుపుతూ ఉంటే ఒక్క అవకాశం అని చెప్పీ ప్రజా వ్యవ స్థను బ్రష్టు పాటిం చారన్నారు. టీడిపి హయాంలో బిసిలకు న్యాయాం జరిగిందని, అన్ని వర్గాలకు అండ గా ఉన్న చంద్రన్న ను మన ముఖ్య మంత్రిగా చేసూకోవడమే లక్ష్యం గా కలిసిపని చేయా లని ప్రజలు కోసమే తన జీవితాన్ని దార పోసిన కందికుంట వెంకటప్రసాద్ ను గెలిపించుకుందామన్నారు. పలువురు బిసి నాయకులు మాట్లాడు తూ వైసిపి ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేసిందనీ. టీడీపీ తోనే బిసిల అభివృద్ధి అన్నారు.బిసిలకు సము చిత స్థానం కలిస్తున్న టిడిపిని అధి కారం లోకి తెచ్చుకుం దాం అన్నారు.మాజీ కన్వీనర్ దాదెం శివారెడ్డి, సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, మాజీ ఎంపీపీ మబుసాబ్, బషీర్ అహ్మద్, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ అంజినప్ప, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ అశ్వర్త నాయుడు, బావాజీ, బిసినాయకులు దేవేంద్ర గౌడ్, రామ్మో హన్, మురళి, ఉత్తన్న, యువ నాయకులు సతీష్, గుత్తా ప్రసాద్, సూరి, శ్రీనివాసులు, శాను, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసంపల్లిలో వైసీపీ నాయకుల అరాచకం

- మృతిచెందిన ఓ దళితుడి అంతక్రియలను అడ్డుకున్న వైనం
- మృతదేహంతో ఐదు గంటల పాటు నిరీక్షణ
- ఎస్సీల స్మశాన వాటికకు కేటాయించిన స్థలంపై వివాదం
- ఆ భూమి తనదేనంటూ వైసీపీకి చెందిన కుటుంబం అడ్డుకోవడంపై దళితుల ఆగ్రహం
- రెవిన్యూ, పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారం -అధికారుల సమక్షంలోనే అంతక్రియల తంతు పూర్తీ

**ధర్మవరం (చెన్నేకొత్తపల్లి) మేజర్ న్యూస్ :** అధికార వైసీపీ నాయకుల అరాచకాలకు అడ్డుఅదుపులేకుండాపోతోంది. చివరికి దళితుల స్మశాన వాటిక కోసం కేటాయించిన భూమిపైన కూడా తమమ అదికార దర్పాన్ని చూపించి అంతక్రియలను సైతం అడ్డుకున్నపరిస్థితి. దీంతో దళితులు మృతదేహంతో దాదాపు 5గంటల పాటు నిరీక్షించాల్సిన పరిస్థితి చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది.



**వివరాలలోకి వెళితే..**

చెన్నే కొత్తపల్లి మండలం బసంపల్లిలో దళితుల కోసం నెల రోజులక్రితం రెవిన్యూ సిబ్బంది సర్వేచేసి స్మశాన వాటిక స్థలాలకు హద్దులను కూడా ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో తమకు అధికారులు కేటాయించిన స్థలంలో మృతుడు నాగన్న అంతక్రియలు నిర్వహించడానికి వెళ్లగా శంకరనారాయణ కుటుంబసభ్యులు అడ్డుకోవడంతో సమస్య మొదలైంది. ఈ భూమి తమదని ఇక్కడ శవాన్ని పూడ్చడానికి ఒప్పుకోమంటూ వైసీపీకి చెందిన శంకరనారాయణ కుటుంబీకులు అడ్డుతగిలారు. తమకు స్మశానం కోసం అధికారులే ఈ భూమిని కేటాయిం చారని అడ్డుకోవడానికి మీరెవ్వరంటూ దళితులువారితో వాగ్వాదానికి దిగారు. అయినా వారు ఒప్పుకోకపోవడంతో సమస్యను రెవిన్యూ, పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో తహసీల్దార్ హమీదా బాషా, రామగిరి సీఐ శివప్రసాద్, ఎస్ఐ శ్రీదర్ సిబ్బందితోకలిసి అక్కడికి చేరుకుని ఇరువర్గాలతో చర్చించారు. ఇదిప్రభుత్వ భూమి అని ఎస్సీల స్మశానవాటిక కోసం కేటాయించడం జరిగిందని అడ్డుకునే హక్కు మీకు లేదని లాఅండ్ ఆర్డర్ను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో చివరికి వైసీపీకి చెందిన ఆ కుటుంబీకులు అక్కడి నుంచివెళ్లి పోయారు. ఈ వివాదంవల్ల దాదాపు 5గంటల పాటు మృ తదేహంతో నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరికి అధికారుల సమక్షంలోనే అం తక్రియల తంతును నిర్వహించారు.

**20 ఏళ్లుగా స్మశాన కష్టాలు..**

బసంపల్లి గ్రామంలో కొందరు దళితులకు స్మశాన వాటికకు కష్టాలు ఈనాటివి కాదు. దాదాపు 20ఏళ్ల నుంచి వారిని స్మశాన కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వారిలో దురదృష్టవ శాత్తు మృతిచెందిన సందర్భంలో అంతక్రియలు నిర్వహించుకోవాలంటే సమస్యను ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఉండేది. గ్రామానికి చెందిన దళితుడైన అనగాల నాగన్న (68) అనే వృద్ధుడు గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కుటుంబసభ్యులు, బంధువులు శుక్రవారం అంతక్రియలకు ఏర్పాట్లు చేపట్టారు. అయితే అదే గ్రామంలోని వైసీపీకి చెందిన శంకరనారాయణ ఆయన కుమారులు ప్రకాశ్, సత్యనారాయణ, ఆనంద్ ఇతర కుటుంబసభ్యులు వారిని అడ్డుకోవడంతో వివాదం తలెత్తింది. ఎస్సీల స్మశాన వాటిక కోసం గ్రామసమీపంలో సర్వేనెంబరు 17-1బీలో 1.39ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయి స్తూ గత ఏడాది అక్టోబరులో అప్పటి తహసీల్దార్ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో నెల రోజులక్రితం రెవిన్యూ సిబ్బంది సర్వేచేసి స్మశాన వాటిక స్థలాలకు హద్దులను కూడా ఏర్పాటుచేశారు. ఈ సమస్యను పరిష్కరించుకోవడం కోసం తమకు స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలంటూ గత కొన్నేళ్లనుండి పోరాడుతూనే ఉన్నారు. ఎట్టకేలకు గతఏడాది అక్టోబరు 10న 1.39 ఎకరాల భూమిని ఎస్సీల స్మశాన వాటికకుకేటాయిస్తూ తహసీల్దార్ ఉత్తర్వులు ఇచ్చారు. తాజాగా ఆ స్థలంలోనే వివాదం తలెత్తడంతో అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించడంతో ప్రస్తుతానికి వివాదం సద్దుమణిగింది.

# బీసీలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ

**- బికె పార్ధసారథి**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ టిడిపి కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం జయహో బిసి కార్యక్రమంను శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బికే పార్ధసారథి ఆదేశాలతో జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుంటి మద్ది రంగయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్ధసారథి మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు అన్ని విధాల పెద్దపీట చేసిందన్నారు. దేశంలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ మొదటగా అధికారంలోకి వచ్చినపుడు నందమూరి తారక రామారావు గారు మంత్రివర్గంలో ఎక్కువ మంది బిసిలకు అవకాశం కల్పించారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం బీసీల ఓట్లతో గద్దెనెక్కి బీసీలకు మొండి చేయి చూపిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీకి బీసీల సత్తా ఏంటో ఓట్ల రూపంలో చూపి వైసిపిని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కార్పొరేషన్లు ప్రవేశపెట్టి బీసీల అభ్యున్నతికి కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర సాధికారక కన్వీనర్లు గంగలకుంట రమణ, పాండురంగప్ప, సగరగోపాల్, హుజూర్, ఈశ్వర్, కన్వీనర్లు,



రవిశంకర్, సిద్దలింగప్ప, సిద్దయ్య, నరహరి, లక్ష్మీరెడ్డి, గాయత్రి, జనసేన పట్టణ అధ్యక్షులు లోకేష్, లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్, జిల్లా యాదవ సాధికారిక అధ్యక్షులు కేశవయ్య, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు అశ్వర్థప్ప, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, సర్పంచ్ శ్రీనివాసులు, జిల్లా కురుబ సాధికారిక అధ్యక్షులు గోవిందప్ప, కౌన్సిలర్లు గీతా హనుమంతు, గిరి, వేంకటగిరి పాళ్యం శ్రీనివాసులు, లక్ష్మీనారాయణరెడ్డి, రామకృష్ణ, అనసూయమ్మ, పోతిరెడ్డి, అశ్వర్థ నారాయణ, రియాజ్, కటిక కన్నా, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు గ్రామ పంచాయతీ అధ్యక్షులు, మహిళలు, జనసేన పార్టీ కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు

ధర్మవరం మేజర్ న్యూస్ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు ఉంటాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటమయ్య,పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 36వ వార్డులో శుక్రవారం బాబుష్యూరిటీ భవిష్యత్తుకుగ్యారెంటీ కార్యక్రమాన్ని టీడీపీ పట్టణ ప్రచార కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మినిమ్యానిపేస్టో పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ నాలుగున్నర ఏళ్లపాలనలో దౌర్జన్యాలు, అరాచకాలు, కబ్జాలు, అక్రమ కేసులతో రాష్ట్ర అతలాకు తలమైందన్నారు. అభివృద్ధి మాత్రం మచ్చుకైన కనిపించలేదన్నారు. మ ఖ్యంగా చేనేత వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. టీడీపీ హయాంలో చేనేతలకు అనేక పథకాలు అందజేయడం జరిగిందన్నారు. తిరిగి



టీడీపీ అధికారంలోకి వస్తేనే చేనేత, రైతుతోపాటు అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు భీమనేని ప్రసాద్ నాయుడు, కత్తుల బాబ్జి, బిల్లేశీ నా,మాదనమహేశ్వరి,మాదన సుబ్బయ్య, శీలామూర్తి, జిలకరశీన, అత్తర్ రహీంబాషా,రాళ్లపల్లిషరీప్,మారుతీస్వామి,చట్టా లక్ష్మీనారాయణ, కరెంటు ఆది, మాదవరెడ్డి, గోసల శ్రీరాములు, బడిగింజల రమణ, తోట నారాయణస్వామి, యుగందర్, చెలిమిశివరాం, ఇర్షాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాలసముద్రంలో 'పల్లెకు పోదాం అభియాన్'



గోరంట్ల, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెకు పోదాం అభియాన్ లో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో పాలసముద్రం గ్రామంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక నాయకురాళ్లు నాగలక్ష్మి, స్వప్న, నాగరత్న లు 192 మరియు 193 పోలింగ్ బూత్‌లో ఈ కార్యక్రమానికి ప్రబారిగా మేదర శ్రీనివాసులు, బి శంకర, రామాంజమ్మ వెళ్లి గ్రామంలో మహిళలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం సందర్భంగా వారందరికీ పథకాలను వివరించి మీరు ఈ పథకాల ద్వారా అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

**-సమావేశం నిర్వహించిన మంత్రి ఉషాశ్రీచరణ్**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనములో శుక్రవారం రొద్దం మండల వ్యాప్తంగా వున్న వాలంటీర్లు, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు ప్రజాప్రతినిధులుతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేవి ఉషాశ్రీచరణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలును మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి మన జగనన్న ప్రభుత్వంకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వాల్మీకి శాంతమ్మ పాల్గొనడం జరిగింది.

## 'పల్లెకు పోదాం అభియాన్' పోస్టర్లు విడుదల

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపుమేరకు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో 'పల్లెకు పోదాం అభియాన్' కార్యక్రమంను ప్రతి గ్రామంలోనూ బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయుటకు శుక్రవారం పెనుగొండ అసెంబ్లీ కో



కన్వీనర్ ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎనుముల రామకృష్ణ, సీనియర్ నాయకులు అంగడి రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు హనుమంతు యాదవ్, పట్టణ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# 11న ఉచిత గుండె వైద్య శిబిరం

**- ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సేట్టిపీ జయ చంద్రారెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం యుటిఎఫ్ జోన్ సహకారంతో అనంతపురం నగరానికి చెందిన మార్క్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 11వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు హిందూపురం పట్టణంలోని ఆల్ హీలాల్ పాఠశాల యందు ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు ధర్మవరం ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్, శ్రీ సత్య సాయి జిల్లా యూపీఎఫ్ అధ్యక్షులు శెట్టి పీ జయ చంద్రారెడ్డి తెలిపారు. అనంతరం ధర్మవరంలోని ఆత్మీయ ట్రస్ట్ కార్యాలయంలో ఉచిత గుండె వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నీ వైద్య శిబిరంలో 2డి ఎకో /ఈసీజీ/ షుగర్/ బిబి ఉచితంగా నిర్వహించబడునని తెలిపారు. ఈ పరీక్షలు చేయించుకునేవారు తప్పక రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. చేపిచ్చుకునేవారు. ఇటీవల కాలంలో చిన్న వయసు, యువతులే గుండె జబ్బుల ప్రమాదానికి గురై, సరి అయిన అవగాహన లేక, జాగ్రత్తలు తీసుకోలేక పోవడం వలన మృతి చెందుతున్నారని తెలిపారు. కావున అన్ని వయసులో ఉన్నవారు ఉపయోగించుకొని తమ ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శివయ్య, చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల అన్నమయ్య జిల్లా పీలేరు వద్ద ఎర్రచందనం స్మగ్లర్ల చేతిలో 14వ బెటాలియన్ కానిస్టేబుల్ గణేష్ వీర మరణం పొందిన విషయాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకమ్ మధుసూదన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గణేష్ భార్య అనూష తల్లి అలివేలు పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని సాయి నగర్కు చెందిన జనసేన క్రియ శీలక సభ్యుడు కనగానపల్లి మండలం ప్రజల కుంట బంధువుల ఇంటికి వెళ్లి, మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకూ అంత్యక్రియల కోసం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే త్వరలో ఐదు లక్షల బీమా చెక్కు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెందిన వెంకటప్ప జనసేన పార్టీ నాయకులు మత్స్యకార విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులతో పాటు నాగ సుధాకర్ రెడ్డి, జివి, ఉజ్జినప్ప, వెంకటేష్, కోటికి రామాంజి, కడపల సుధాకర్ రెడ్డి, ప్రతాప్, రమేష్, రాజేష్, చిలకం సుధాకర్ రెడ్డి, భాషా తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి జిల్లా సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టు ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ పోటీలలో పాల్గొనే సత్యసాయి జిల్లా హాకీ జట్టును హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, సత్యసాయి జిల్లా సెక్రెటరీ బి సూర్య ప్రకాష్, హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బివి శ్రీనివాసులు పత్రికా ముఖంగా ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ జట్టు సభ్యులుగా వంశీకృష్ణ(కెప్టెన్) మహేష్, అభిషేక్, ఫజులుద్దీన్, శబరీష్ గౌడ్, శివప్రసాద్, వెంకట్ అభిషిక్త్, రితీష్, రవితేజ, గణేష్, సంతోష్, అఖిల్ కుమార్ రెడ్డి, సాదిక్ వలి, సంతోష్ కుమార్ రెడ్డి, సాత్విక్, అభిరామ్, ఆదికేశవ, రాంచరణ్. ఈ జట్టుకు కోచ్‌గా ఎస్ హసేన్ వ్యవహరించనున్నారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు యల్.యం. యస్.కార్పొరేట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత, హాకీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ యన్. మహమ్మద్ అస్లాం క్రీడా దుస్తులను వితరణ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి, జిల్లా జట్టును విజేతగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాకీ సత్యసాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్, హాకీ సత్యసాయి జిల్లా జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు.. బహుమతులు అందజేత



**కదిరి, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో వున్న నైపుణ్యమును, సామా జిక స్పృహను గుర్తించి వారి అభివృద్ధికి ప్రోత్సహిస్తున్న సంస్థ రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు,మొటుకుపల్లి గా వున్నదని ఏపిఎస్ ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ తెలిపారు. శుక్రవారం ఆర్.డి.టి రీజినల్ డైరెక్టరు శాంతమ్మ గారి అధ్యక్షతన మొటుకు పల్లి ఆర్.డి.టి ప్రాం గణములో విద్యార్థు లకు క్విజ్ పోటిలు నిర్వహించి, బహుమ తులను అందజేసారు. ఈ సందర్భముగా సమావేశమునకు ముఖ్య అతిథిగా ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ హాజరై మొదటి బహు మతి పొందిన నల్లచె రువు, రెండవ బహు మతి పొందిన తనకల్లు విద్యార్థులకు బహు మతులు ప్రదానం చేశా రు. పై చదువులు చదవ లేని పేద విద్యా ర్థులను వున్నత విద్యా సంస్థలో చేర్పించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఆర్.డి.టి సంస్థ యొ క్క ఉద్దేశ్యము ఉన్నత మైనదని హరిమోహన్ తెలిపారు. ఆర్.డి.టి సంస్థ,మొటుకుపల్లి అనేక రంగాలలో అన్ని రంగాలకు కృషిచేస్తు న్నదని శాంతమ్మ తెలిపారు. ఈ కార్య క్రమములో ఆర్గనైజర్ మోహన్ మురళీ, సెక్టర్ టీం లీడర్లు కేశవ మూర్తి,గౌనిపల్లి టీచర్ మోహన్ రెడ్డి, పద్మావతి తదితరులు పాల్గోన్నారు.

## కామ్రేడ్ ఎస్ ఏ.రవూఫ్ వర్ధంతి



**కదిరి, మేజర్‌న్యూస్ :** నల్సర్‌బరి, మావోయిస్టు ఉద్యమ నిర్మాత కామ్రెడ్ ఎస్‌ఏ రవూఫ్ వర్ధంతి 12వ వర్ధంతిని శుక్రవారం కదిరి మున్సిపాల్టీ పరిధిలోని కుటాగుళ్లలో ఆయన స్మారక స్థూపంవద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విప్లవ ఉద్యమాలకు నాయకత్వం వంచించి పీడిత, తాడిత వర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. జీవిత చమరాంకం వరకు చారుముజందార్ సిద్దాంతవారుసుడిగా సుదీర్ఘ కాలం పని చేశారని, జైలులో బంధించిన వెరువని గొప్ప పోరాట యోధుడు అని కీర్తించారు. తను నమ్మిన సిద్దాంతం కోసం జీవితాంతం పోరాటం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జి. వెంకటేష్, కె. ప్రసాద్, కుటాగుళ్ల వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా కొల్లాపురి మహాలక్ష్మికి పూజలు



**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలంలోని రత్నగిరి గ్రామంలో వెలసిన పురాతన కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారి మూలవిరాట్ కు శుక్రవారం విశేష పూజలు చేశారు.వివిధ రకాల రంగు రంగుల పూలతో అర్చకులు ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయంలో కొల్లాపురి మహాలక్ష్మి అమ్మ వారికీ భక్తులు ప్రత్యేక పూజలు చేయించి మహా మంగళారతి చేయించారు.పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థం ప్రసాదాలు అందించారు.ఆంధ్ర సమీపంలోని కర్ణాటక భక్తులు పూజలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు.

## మండల వ్యవసాయ సలహా కమిటీ సమీక్ష సమావేశం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వ్యవ సాయ శాఖ కార్యాలయం నందు శుక్రవారం మండల వ్యవసాయ సలహా కమిటీ సమీక్ష సమా వేశాన్ని మండల ఆర్బి కె చైర్మన్ వై వి శంకర్ నాయుడు ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా రైతులకు సంబంధించి సబ్సిడీ ఎరువులు , రైతు భరోసా కేంద్రాల ద్వారా పీఎం కిసాన్ ఈ–కేవైసి, పంట నమో దు తదితర అంశాలకు సంబంధించిన విధి విధానాల గురుంచి ఆర్బికె చైర్మన్ వై.వి శంకర్ నాయుడు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అర్హులం దరికీ ఎటువంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని గ్రామస్థా యిలో సబ్సిడీ ఎరువు లు గురించి అవగా హన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సత్యనారాయణ ,మండల వ్యవసాయ శాఖ అధికారిని లక్ష్మీ ప్రియ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు తదిత రులు పాల్గొన్నారు.

## నేటినుండి వైస్సార్సీపీ ప్రచారానికి శ్రీకారం

### - ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



**రొళ్ల, మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గం లోని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఎన్నికల ప్రచారానికి శనివారం నుండి శ్రీకారం చుట్టూతున్నారు. ముందుగా నియోజకవర్గానికి ఈశాన్య దిశలో ఉన్న చంద్రకచర్ల గ్రామం నుండి ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు ఆంజినేయ స్వామికి ప్రత్యేక పూజలు చేయించి స్వామి ఆశీస్సులు పొందిన నంతరం గ్రామం లో ప్రచారం ఉంటుందన్నారు.కావున నియోజకవర్గం లోని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, వైస్ ఎంపీపీ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, నామినేటెడ్ పదవుల ప్రభుత్వ ప్రతినిధులు, కన్వీనర్లు, జే సీ ఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు ప్రచార కార్యక్రమం లో పాల్గొని విజయ వంతం చేయాలని అభ్యర్థి కోరారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి..

### పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే కావాలని టీడీపీ తీర్మానం

### స్థానికేతరులకు టికెట్ ప్రచారంపై మండిపడిన తెలుగు తమ్ముళ్లు

### పల్లెకు మద్దతు గా మండల సర్వ సభ్య సమావేశం లో టీడీపీ కమిటీ ఏకగ్రీవ తీర్మానం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావా లని, పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మె ల్యే కావాలని ఓడి చెరువు మండల టీడీపీ కమిటీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఐటిఐ నిర్వహించిన టిడిపి సర్వసభ్య సమావేశంలో తెలుగు దేశం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.రాష్ట్ర భవిష్య త్తు కోసం చంద్రబాబు నాయుడు ఏపికి ముఖ్యమంత్రి కావా లని పుట్టపర్తి అభివృద్ధి కోసం పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షిస్తూ వారికి మద్దతుగా అన్ని పంచాయతీలోని దేవాలయాల్లో టీడీపీ అధ్వర్యంలో తెలుగు దేశం అభిమానులు కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కమిటీ సభ్యులు మాట్లాడు తూ గత 25 సంవత్స రాలుగా నల్లమాడ ఆ తరువాత కొత్తగా ఏర్ప డిన పుట్టపర్తి నియో జకవర్గంలో ప్రజలకు అండగా నిలబడి తెలు గుదేశం పార్టీకి ఒక సేవకుడిలా కంటికి రెప్పలా కార్యకర్తల్ని కాపాడుకొంటు పార్టీ బలోపేతానికి అహర్ని శలు పనిచేశారు. పల్లెకు మద్దతు గా నియోజకవర్గంలో అందరం కలిసి కట్టుగా పని చేసి టీడీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. నియో జకవర్గంలో ఏ కష్టమొ చ్చినా తానున్నానం టూ ప్రజలకు అండగా నిలిచారు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పగలు,రాత్రనక వారి కష్టాల్లో పాలుపంచుకు న్నారు. కంటికి రెప్పలా ప్రజలను కాపాడుకొం టూ ఈ సైకో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరే కంగా పోరాడుతూ ఈ సైకో జగన్మోహన్ రెడ్డి పాలనపై దుమ్మెత్తి పోశారు. ప్రజలకు అత్యంత దగ్గరగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లో ఉంటూ వస్తున్నారు. ప్రజలే దేవుళ్ళు పార్టీ దేవాలయంగా భా వించి పనిచేసే పల్లె రఘునాథ్ రెడ్డి లాంటి వ్యక్తికి పుట్టపర్తి టికెట్ ఇవ్వాలని టిడిపి అధిష్టానాన్ని కోరారు. నియోజకవర్గంలో ఎలాంటి సంబంధం లేని స్థానికేతర్లకు టికెట్ కేటాయిస్తే టిడిపి ఓటమి చవిచూ డటం ఖాయమని అన్నారు. ప్రజలు, టీడీపీ కార్యకర్తల మనో భావాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం ,ప్రజల కోసం పని చేసిన పల్లె కే తిరిగి టికెట్ ఇస్తే ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపిం చుకొని ఈ రాష్ట్రానికి చంద్రబాబును ముఖ్య మంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మీకు విన్న వించుకొంటున్నామని మండల కన్వీనర్ జయ చంద్ర, తదిత రులు పేర్కొన్నా రు .పార్టీ కోసం 25 ఏళ్లుగా పుట్టపర్తి నియోజక వర్గ అభివృ ద్ధికి సేవ చేస్తున్న పల్లె రఘునాథ్ రెడ్డి నీ కాదని పొరబాటున టీడీపీ అధిష్ఠానం స్థానికేతరులకు టికెట్ ఇస్తే ,గెలిచే టీడీపీ సీటును కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ నియోజకవర్గంలో వైసిపిని ఓడించి పల్లె రఘునాథరెడ్డి ని ఎమ్మె ల్యే గా గెలిపించి చంద్ర న్న కు కానుకగా ఇస్తా మన్నారు. ఈ నియో జకవర్గం నుంచే టీడీపి విజయం తో ప్రారం భించి అది చంద్రబా బుకు బహుమతిగా టీడీపీ కార్యకర్తలు ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయ కులు, టీడీపీకుటుంబ సభ్యులు మహిళా సంఘాల నేతలు టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయ కులు తదితరులు పాల్గొన్నారు. మండల పార్టీ కన్వీనర్ జయ చంద్ర, మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్ట ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంజనప్ప, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజనే యులు, పార్లమెంటరీ తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, నియో జకవర్గ టిఎన్టియుసి అధ్యక్షులు నిజాం వలి,మాజీ కన్వీనర్లు రాజారెడ్డి రామానా యుడు, మండల ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, ఐ టి డి పి షాన్వాజ్, ఇర్షాద్, మైనార్టీ నాయకులు షబ్బీర్, ఎస్సీ సెల్ నాయకులు శ్రీనివా సులు, పిచ్చిలి నరసిం హులు,నారపరెడ్డి, అంజన్ రెడ్డి, సి. సురేష్, పందిపోటు శంకర తదితరులు పాల్గొన్నారు.

### మాలలకు ప్రాతినిధ్యం కల్పించండి

# ప్రజాసేవకు అవకాశం కల్పించండి

### హళ్ళికెర జగన్నాథ్ ప్రసాద్



**మడకశిర మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా దళిత సామాజిక వర్గం అభ్యున్న తిని కాంక్షించి సమాజ, ప్రజా సేవ చేయాలన్న తలంపుతో స్వచ్ఛందంగా ప్రభుత్వ ఉద్యోగంను వదులుకోని వచ్చాననితన ఆశయ సాధనకు పాలకులు చేత ఇవ్వాలని హళ్ళికేర జగన్నాథ్ ప్రసాద్ పేర్కొన్నా రు.అవకాశం కల్పిస్తేమడకశిర అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేయడానికి సిద్దంగా వున్నట్లు ఆయన తెలిపారు. ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ దళిత సామాజిక వర్గంలోనియోజకవ ర్గంలో మాదిగలతో పాటు మాల సోదరులు వుంటున్నా రని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పటికి 3 పర్యాయలు వివిధ పార్టీల అధినాయక త్వం మాదిగ సోదరులకు అవకాశం కల్పించడం అభినందనీయం అయితే ఈ మారు మాలలకు అవకాశం ఇస్తే తాను వైకాపా నుండి పోటీ చేయడానికి సిద్దంగా వున్నానని సామాజిక కుల ప్రాతి పథకం ద్వారా కల్లించని పక్షంలో సృతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ప్రజా సేవకు బాట వేసుకుంటానని జగన్నాథ్ తన మనోబావాన్ని వ్యక్తం చేశారు. కాగా ఇప్పటి వరకు పలు పార్టీలు స్థానికేతర అభ్యర్థులకే అభ్యర్థిత్వం కల్పిస్తు రావడం తో మడకశిర ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో వుంటోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్తానికుడైన తనకు అవకాశం కల్పించి అభ్యర్థిత్వం కట్టబెడితే ఈ ప్రాంతంపై అవగాహన వుండడంతో పాటు స్వచ్చందంగా టీచర్ ఉద్యోగ విరమణ పొందిన తనకు క్షేత్రస్థాయిలో ప్రజా సంబందాలు వుంటున్న తరుణంలో తన గెలుపు నల్లెరు మీద నడక మాదిరని తెలిపారు. పాలకులు అవకాశం కల్పించని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ప్రజాబలంతో విజయప థంలో ముందుంటానని ధీమా వ్యక్తంచేశారు.

## హత్యకు గురైన వెంకటరమణ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దాదిమివారిపల్లి తండ కు చెందిన వెంకటర మణ నాయక్ జనవరి 7 తేదీన దారుణ హత్యకు గురయ్యారని ఆ కుటుంబాన్ని ప్రభు త్వం అన్ని రకాల ఆదు కోవాలని సత్యసాయి జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు ప్రసాద్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాధిత కు టుంబ సభ్యులతో కలిసి తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్య క్షులు ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ వెంకట రమణ నాయక్ ను లోకేజీ పల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బాబు వెంకట రమణ నాయక్ పొలా న్ని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని దురుద్దే శంతో అతి కిరాతకంగా కర్ణాటకలోని అడవు ల్లో పెట్రోల్ పోసి కిరాత కంగా చంపారని వారు ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రభుత్వం మృతు ని కుటుంబానికి అన్ని రకాల సదుపాయా లతో పాటు, వెంకట రమణ నాయక్ మృతి కి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశా రు. లేనిపక్షంలో ఎస్టీ కమిషన్ కలిసి బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న అందరికీ ఆదర్శప్రాయుడు

**-ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**

**- గజమాలతో ఎమ్మెల్యేని సన్మానించిన వడ్డెర్లు**





**హిందూపురం మేజర్ న్యూస్:-** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న నేటి ఆధునిక సమాజానికి ఆదర్శప్రాయుడని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం మునిసిపాలిటీ పరిధిలోని శ్రీకంఠపురం ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణకు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కార్మిక కర్షక తాడిత పీడిత ప్రజల అభ్యున్నతికై నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ లక్ష్యమే అన్ని వర్గాల అభివృద్ధి అన్నారు. వడ్డే ఓబన్న ఒంటరిగానే స్వాతంత్రోద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారికి ముచ్చెమటలను పట్టించారన్నారు. అతని అభ్యుదయ భావాలతోనే పలువురు స్వాతంత్రోద్యమంలో చేరి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఆదోవలోనే నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. హిందూపురం నియోజకవర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీని మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించాలని, నాకు హిందూపురం ప్రజలకు సేవ చేసే అవకాశం దొరకడం పూర్వజన్మ సుకృతం అని, హిందూపురం నియోజకవర్గ ప్రజలకు నా అభిమానులకు ఎంతో రుణపడిఉన్నానని. మీ సేవ చేసే భాగ్యాన్ని మరోసారి నాకు కల్పించి మీరు నన్ను తీర్చుకునే అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబికా లక్ష్మీనారాయణ,గ్రీన్ పార్క్ నాగరాజ్,డి ఈ రమేష్, కొల్లుకుంట అంజనప్ప, రంగప్ప, ప్రసాద్, దుర్గా నవీన్, సునీల్,శ్రీదేవి,లక్ష్మీదేవి, కౌన్సిలర్ మంజుల, పరిగి అనుమయ్య, చిలమత్తూరు చంద్ర, కృష్ణమూర్తి,ఎంపీటీసీ సూరి, మాజీ కౌన్సిలర్ పరిమళ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ,భారీ ఎత్తున వడ్డెర్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## 14న రామగిరికి

# నారా భువనేశ్వరి రాక

**-మాజీ మంత్రి పరిటాల సునీత**



**రామగిరి మేజర్ న్యూస్:** శ్రీ నారా చంద్రబాబు నాయుడు సతీమణి, నారా భువనేశ్వరమ్మ ఈనెల 14వ తేదీన రామగిరి మండలంలో పర్యటిస్తున్నట్లు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ "నిజం గెలవాలి"అనే కార్యక్రమంలో భాగంగా, 2024, ఫిబ్రవరి 14వ తేదీన, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం, కనగానపల్లి మండలంలోని వేపకుంట మరియు రామగిరి మండలంలోని పోలేపల్లి గ్రామాలలో పర్యటిస్తారని, నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో కనగానపల్లి మండలం వేపకుంట గ్రామంలో మరణించిన బెస్త నారాయణ కుటుంబ సభ్యులను మరియు పోలేపల్లి గ్రామంలో మరణించిన కొంపల్లి వెంకటరాముడు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేస్తారని ఆమె తెలిపారు. కావున శుక్రవారం పోలేపల్లి గ్రామంలో స్థానిక మండల, గ్రామ నాయకులతో కలసి ఈ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు రంగయ్య, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల యూనిట్ ఇన్చార్జ్ శివకుమార్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలి

**- కమిషనర్ వై.మేఘ స్వరూప్**



**అనంతపురం కార్పొరేషన్ , మేజర్ న్యూస్ :** ప్రతి అభివృద్ధి పని నాణ్యత గా చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని కమిషనర్ మేఘ స్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం నగరం లోని హమాలీ కాలనీ, అశోక్ నగర్, విద్యుత్ నగర్ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. వర్క్ ఆర్డర్ ప్రకారం పనులు చేశారని కమిషనర్ ఆరా తీశారు. పనులు జరిగే సమయం లో ఇంజినీర్లు అందుబాటులో ఉండాలన్నారు. క్వాలిటీ కంట్రోల్ నివేదిక తప్పనిసరిగా చూస్తామన్నారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలోనే ఆయా స్టేజ్ల ప్రకారం పనుల, రికార్డులను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలనీ ఆదేశిస్తూ అలాగే బిల్లు చెల్లింపులలో కూడా జాప్యం లేకుండా అన్ని స్టేజిలో వేగంగా రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈఈని ఆదేశించారు.

### రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

పేదలందరికీ ఇళ్లు పథకానికి సంబంధించి ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని కమిషనర్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. 36వ సచివాలయానికి కమిషనర్ ఆకస్మిక తనిఖీచేశారు. రిజిస్ట్రేషన్ లో ఏమైన సమస్యలుంటే అధికారులకు దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రతి వార్డు కార్యదర్శి నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమములో ఈ.ఈ సుధారాణి, ఏ.ఈ బాబావలి మరియు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ ఓటమి.. టీడీపీ గెలుపు

# కళ్ల ముందే కనిపిస్తోంది

**-నాయకులంతా ఐకమత్యంగా పని చేయాలి**

**-ఏ ఒక్క చిన్న ఛాన్స్ కూడా వైసీపీకి ఇవ్వొద్దు**

**-మ్యానిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి**

**-క్యాడర్‌కు మాజీ మంత్రి పరిటాల సునీత దిశానిర్దేశం**



**రాప్తాడు, మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి.. టీడీపీ గెలుపు కళ్ల ముందే కనిపిస్తోందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వారికి కొన్ని కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో చిన్న చిన్న విబేధాలు ఉంటాయని..ఇలాంటి సమయంలో ఎవరూ వాటిని మనసులో పెట్టుకోవద్దన్నారు. మనందరి లక్ష్యం టీడీపీని మరోసారి అధికారంలోకి తీసుకుని రావడమేనన్నారు. అందుకే ప్రతిఒక్కరూ విబేధాలను పక్కనపెట్టి ఐకమత్యంగా పని చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. మీరంతా కలసి పని చేస్తే.. ఇప్పటికే టీడీపీ వైపు చూస్తున్న వైసీపీ నాయకులు మన పార్టీలోకి వస్తారన్నారు. వారందర్నీ మనమే ప్రోత్సహించి పార్టీలోకి తీసుకుని రావాలన్నారు. గ్రామాల్లో టీడీపీకి బలమైన ఓటు బ్యాంక్ ఉందని.. దానిని మరింత పెంచే విధంగా కృషి చేయాలన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా మినీ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. అలాగే వైసీపీ చేస్తున్న అరాచకాల్ని, ఎమ్మెల్యే వైఫల్యాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ రెండు నెలలు మనం కష్టపడితే.. భవిష్యత్ అంతా మనదేనన్న సంగతి మర్చిపోవద్దన్నారు. ఎక్కడా ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని.. చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని సునీత సూచించారు...

# నీటి సమస్యను పరిష్కరించిన మెట్టు గోవింద రెడ్డి



**రాయదుర్గం టౌన్ న్యూస్ :**రాయదుర్గం పట్టణంలోని19, 20, 21 వార్డుల్లో నీటి ట్యాంకులకు విద్యుత్ అధికారులు కనెక్షన్లు తొలగించడంతో ఆ ప్రాంతంలో నీటి ఎద్దడి నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపిఐఐసి చైర్మన్, నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి స్పందించారు. శుక్రవారం సాయంత్రం సంబందిత విద్యుత్ అధికారులతో మాట్లాడి కరెంటు కనెక్షన్ పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ట్యాంకులకు నీటి సరఫరా కొనసాగింది. ఆ ట్యాంకుల వద్దకు ఆయనే స్వయంగా వెళ్లి నీటిని విడుదల చేశారు. స్థానిక మహిళలతో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి చర్చలు తీసుకున్నట్లు వారికి తెలిపారు. నీరు విడుదల చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మెట్టుగోవిందరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, ఐనాపురం మంజునాథ, నజీర్, శ్రీనివాసులు వార్డు ఇన్చార్జి పైతోట రఘు, వైసీపీ నాయకులు పొరాళ్ల శివ, రామాంజనేయులు, గోనబావి నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చేనేత జిల్లా మహాసభ

-తరలివచ్చిన నేతన్నలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** భారతదేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతిపెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగిడే మాధవస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, సత్య సాయి జిల్లా కార్యదర్శి వేమయ్య తెలిపారు. మండల కేంద్రంలోని శుక్రవారం లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు జిల్లా చేనేత మొదటి మహాసభను సిపిఐ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా చేనేత రాష్ట్ర జిల్లా నాయకులు చేనేత మొదటగా జెండా ఆవిష్కరించారు. అనంతరం చేనేత రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత వ్యవస్థని నాశనం చేస్తుందని 45 లక్షల కోట్లు చేనేత బడ్జెట్ ఉంటే కేవలం 200 కోట్లు మాత్రం ఇవ్వడం దుర్మార్గం అన్నారు. చేనేత కార్మికులు రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇంతవరకు వారి కుటుంబాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోలేదని చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూడడం తగదని హెచ్చరించారు. చరిత్ర కలిగినటువంటి చేనేత వ్యవస్థను బ్రతికించి నేతన్నలను ప్రభుత్వాలు ఆదుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నేతన్న కార్మికులతో కలిసి వారి హక్కుల కోసం ఉద్యమాలతో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి పాల్గొన్నారు.

## పొగాకు వాడొద్దు..
# ప్రాణం మీదకు తెచ్చుకోవద్దు

- జిల్లా మొబలైజర్ శ్రీరాములు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** పొగాకు వాడి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని జాతీయ పొగాకు నియంత్రణ జిల్లా మొబలైజర్ శ్రీరాములు పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో పొగాకు వాడకం పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో సుందర్ పిఎస్ఐ వెంకటస్వామి జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ మరియు డియంసి శ్రీరాముడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుందుర్పి మండలం యాక్ట్-2003 సిగరెట్టు, ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన నిర్వహించారు. ప్రజలు సరైన ఆహారం తీసుకోవాలని, పొగాకు కాదు అని, ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు మరియు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వినియోగంవల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మరియు మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వలన ఎనిమిది లక్షల మంది మిలియన్ ప్రతి సంవత్సరం 8 మిలియన్ల మంది చనిపోతున్నారని అందులో ఒక్క మిలియన్ ప్రజలు స్మోకింగ్ వల్ల చనిపోతున్నారని తెలియజేశారు. సిగరెట్ వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి క్యాన్సర్ కు ముఖ్యంగా నోటికి మరియు గొంతు క్యాన్సర్ కు కారణం అవుతున్నాయి. అలాగే బహిరంగ ధూమపానము చేసిన మరియు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మరియు జరిమానా రూ. 200లు కూడా విధించడం జరుగుతుంది. పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బూదగవి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలకు హాజరు కావాలని... ప్రముఖులకు ఆహ్వానం

-తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణకు రథసప్తమి వేడుకలకు రావాలని పిలుపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చారిత్రాత్మక బూదగవి సూర్య నారాయణ స్వామి ఆలయంలో మాఘ మాసాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 15, 16వ తేదీలలో నిర్వహించే రథసప్తమి వేడుకలకు హాజరుకావాలని సూర్యనారాయణ సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలకు శుక్రవారం ఆహ్వాన పత్రికలను అందించి, వేడుకలకు రావాలని సాధర ఆహ్వానం పలికారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి అధ్యక్షులు చిరంజీవి కమిటీ సభ్యులు, గ్రామస్తులతో కలిసి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులను అనంతపురంలోని ఆయన గృహానికి వెళ్లి కలిశారు. బూదగవిలో ఈ నెల 15, 16వ తేదీలలో జరిగే రథసప్తమి వేడుకలకు రావాలని కోరారు. వేడుకలకు సంబంధించి ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేశారు. అనంతరం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణ ను ఆయన స్వగృహానికి వెళ్లి ఆహ్వానం పలికారు. రథసప్తమి వేడుకల ఆహ్వాన పత్రికను అందించి , సూర్య దేవాలయాన్ని సందర్శించి , ఆదిత్యుని ఆశీర్వచనం పొందాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ప్రతి ఏడాది లాగే రథసప్తమి వేడుకలకు తప్పకుండా హాజరవుతానని కమిటీ ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ స్వామి ఉత్సవ కమిటీ నిర్వాహకులు తిమ్మప్ప, ధనుంజయ, గోపాల్, అఖిల్, చక్రవర్తి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## అవధూత పర్వతేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో కొలువై భక్తుల ఆరాధ్య దైవంగా పూజలందు కుంటున్న అవధూత పర్వతేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం అమావాస్యను పురస్కరించుకొని అర్చకులు గంగాధర స్వామి, ఉండ బండ ఉమామహేశ్వర స్వామి అవధూత పర్వతేశ్వర స్వామి మూల విగ్రహానికి విశిష్ట పూజలు జరిపారు. అభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి. వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం రాయంపల్లి గ్రామానికి చెందిన రాధమ్మ, సుధాకర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో యావన్మందికి అన్నదాన సంతర్పణ కార్యక్రమాన్ని కొనసాగించారు. రాత్రి శివ మాల ధారణ స్వాములతో పాటు, భక్తులకు సుధాకర్ దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు. అమావాస్యను పురస్కరించుకుని రాయంపల్లి, నేరమెట్ల, వ్యాసాపురం గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున స్వామిని దర్శించుకున్నారు.

## కమర్షియల్ కాంప్లెక్స్‌లోగల డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోండి

- ఏఐఎస్ఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి నందగోపాల్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కమర్షియల్ కాంప్లెక్స్ లో ఉన్న డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సాయికిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నందగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో గల ఉప తహశీల్దార్ లక్ష్మీదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా కమర్షియల్ కాంప్లెక్స్ నందు కళాశాలల ను నిర్వహించి విద్యార్థులకు రక్షణ లేకుండా ప్రాణభయంతో చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున కమర్షియల్ కాంప్లెక్స్ లో గల డిగ్రీ కళాశాలలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంగిస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి కళాశాలపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు మహేష్, శివ, వెంకీ, నరేంద్ర, భార్గవ్, సురేంద్ర, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను
# మరింతగా ప్రజలలోకి తీసుకెళ్లండి

- మంత్రి ఉషాశ్రీచరణ్

-పరిగిలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రంలోని బీరప్ప దేవస్థానం కళ్యాణ మండపంలో పరిగి మండల వ్యాప్తంగా వున్న వాలంటీర్లు, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు స్టోర్ డీలర్లు ప్రజాప్రతినిధులుతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, మరియు పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి ఉషాశ్రీచరణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలును మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి మన జగనన్న ప్రభుత్వంకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వాల్మీకి శాంతమ్మ పాల్గొనడం జరిగింది.

## అనంతపురం పార్లమెంట్
# అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి..

-కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ధరకాస్తు చేసుకున్న పోతుల నాగరాజు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని పోతుల నాగరాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడ లోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో తన దరఖాస్తు, బయోడేటా ఫారాన్ని అందజేశారు. అనంతరం మీడియా కు ప్రెస్ నోట్ ను విడుదల చేసారు. తాను 1994 నుండి ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్నానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీపడే ప్రసక్తే లేదని, బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేసే కాంగ్రెస్ పార్టీ లోకి రావటం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తన చివరి శ్వాస వరకూ ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్యంటానని, అందులో భాగంగానే అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగానూ, లేకుంటే రాప్తాడు నియోజకవర్గానికి అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఏపీ కి రావాల్సిన విభజన హామీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## గిరిజనులకు రద్దు చేసిన సంక్షేమ పథకాలపై ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడరా ?



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులకు రద్దు చేసిన సంక్షేమ పథకాలపై ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ ఎందుకు మాట్లాడరని టిడిపి అనంతపురం పార్లమెంట్ ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు గుజ్జుల వెంకటేష్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం లో ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాలో ఎస్టీ కమిషన్ సభ్యుడు వ డీ త్య శంకర్ నాయక్ గిరిజనులకు అండగా ఉంటామని అనేక గొప్పలు చెప్పుకున్నారని, సింగంపల్లి తండా సీసీ రోడ్లు గత ప్రభుత్వంలో సునీతమ్మ హయాంలో వేసినవి, ఈ ప్రభుత్వంలో తాండలో ఒక రోడ్డు కూడా వేయలేదు అన్నారు. ఎస్టీ కార్పొరేషన్ నిధులు ఎక్కడ పోయాయో కమిషన్ దృష్టికి ఆయన తీసుకువెళ్లాలని సూచించారు. చంద్రబాబు నాయుడు హయాంలో గిరిజనులకు అనేక పథకాలను రూపొందిస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పథకాలను రద్దు చేశారని మండిపడ్డారు. నిరుపేద గిరిజనులకు తమ పిల్లల్ని చదివించుకోలేని దీన స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని రద్దుచేసి గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ విద్యను దూరం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్టీలకు ఏం మేలు చేశారో శంకర్ నాయక్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం



**మడకశిర మేజర్ న్యూస్ :** జన్మదిన వేడుకలు అంటేనే నేటితరం అంగరంగ వైభవంగా జనం నడుమ అట్టహాసంగా నేతలు జరగడం సర్వసాధారణం,అయితే జిల్లా స్థాయి పదవిలో ఉంటూ ఇందుకు భిన్నంగా వృద్ధాశ్రమంలో వేడుకలు జరుపి అన్నదానం చేసి ఆదర్శంగా నిలిచారు ఓ నేత అబిమానులు . మండల పరిధిలోని సిద్ధగిరి గ్రామం కు చెందిన అనంతపురం జిల్లా సహకార బ్యాంక్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆనంద రంగారెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఆయన అభిమానుల ఆమీదాల గొంది గ్రామంలో వుంటున్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధుల నడుమ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. తమ నేత జన్మదినం సందర్భంగా వృద్ధులకు తమ స్వహస్తాలతో అన్నదానం చేసారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం నిర్వాహకుడు తిమ్మారెడ్డి , సిద్ధగంగా, మోహన్ రెడ్డి, దేవరాజు, నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలి

### డాక్టర్ సాహితీ, డాక్టర్ వినీత ఆధ్వర్యంలో బడి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అలవరుచుకోవాలని, దీంతో పిల్లల్లో శారీరక ఎదుగుదలతో పాటు వారిలో మానసిక వికాసం పెంపొందుతుందని పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాహితి, డాక్టర్ వినీత అన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సచివాలయం 2 పరిధిలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నులిపురుగుల తో జరిగే అనర్థాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు పరిశుభ్రతతో అవగాహన కల్పించారు. తరచూ పిల్లలు చేతులను శుభ్రం చేసుకోవాలని, గోర్లు కత్తిరించుకోవడం అలవర్చుకోవాలని తెలిపారు. మరుగుదొడ్లు వినియోగించుకోవాలని, పోషక విలువలతో కూడిన భోజనాన్ని ఆహారంగా తీసుకోవాలని చెప్పారు. సి హెచ్ ఓ శమంతకమణి మాట్లాడుతూ సచివాలయం 2 పరిధిలోని 324 మంది విద్యార్థులకు గాను 309 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. అనారోగ్యం, ఇతరత్రా కారణాలతో పాఠశాలకు గైర్హాజరైన పిల్లలకు ఫిబ్రవరి 16 తేదీ ఆల్బెండజోల్ మాత్రలు అందించనున్నట్లు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాలతి, ఆశా వర్కర్లు భారతి, సువర్ణ, పార్వతి, త్రివేణి, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీలు పద్మజ, కమల, అనసూయ, లీలావతి, సరస్వతి, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు అరికడదాం - ఆడబిడ్డలను కాపాడుదాం...



**అగళి మేజర్ న్యూస్:** మండలంలోని ఇనగలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి భాద్యత అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుత%శీ% సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డిటి రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున, మడకశిర ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగ మల్లేశ్వరి, అగళి పంచాయితి విస్తరణ అధికారి పద్మ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుర్రన్న, ఏ ఎస్ ఐ బషీర్. పాల్గొన్నారు.

ఆర్డిటి రిజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు అందులో బాగాగంగా ఆర్డిటి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని అంతే కాకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం మధ్యలో ఎదురైయ్యే చిన్న చిన్న ఆకర్షణలను త్యాగం చేసినపుడే గొప్పవారు అవుతారని తెలుపుతూ స్వచ్ఛంద సంస్థలు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పని చేసి బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపుదామన్నారు. మడకశిర ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమమని తెలియజేశారు అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన వారికి చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి టీం లీడర్ ఆదినారాయణ,ఉపాధ్యాయులు ముత్యాలమ్మ, మల్లేషప్ప, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లీలావతి, రొళ్ళ ఏరియా టీం లీడర్ ఓబులేసు, వైద్య సిబ్బంది గీత, సాకిబాయి,లక్కమ్మ, అంగన్వాడి కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.




### చలో అసెంబ్లీ ముట్టడిని

## జయప్రదం చేయండి

**రాయదుర్గం మేజర్ న్యూస్ :** డీఎస్సీ ఉద్యోగాలను 23వేలతో నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆధ్వర్యంలో ఈనెల 11న చలో అసెంబ్లీ ముట్టడిని నిర్వహిస్తున్నట్టు ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ

రాష్ట్రము లో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు దాదాపు తన అధికారంలోకి వస్తే 23 వేలతో ఉద్యోగాలు భర్తీ చేస్తాను మెగా డీఎస్సీ ప్రకటిస్తానని నిరుద్యోగులకు ఆశ చూపి 15లక్ష మంది నిరుద్యోగుల ఓట్లతో 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారు కానీ గడిచిన ఈ నాలుగున్నర ఏళ్లలో మెగా డీఎస్సీ నీ ప్రకటించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు.

రాష్ట్రంలో రెండు నెలల్లో ఎన్నికలు ఉండగా 15 లక్షల మంది ఉన్నటువంటి నిరుద్యోగులకు కేవలం 6వేల 100 పోస్టులు ఇచ్చి నిరుద్యోగులకు ఉపాది లేకుండా చేశారన్నారు. నా ఎస్టీ నా బిసి అనే జగన్మోహన్ రెడ్డి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉద్యోగాలకు కేటగిరీలు ప్రకారం ఫీజులు నియమించేవారు కానీ ఈ 2024 టెట్ లో మాత్రం అన్ని క్యాటగిరీల నిరుద్యోగులకు రూ.500 నుంచి రూ.750 వరకు పెంచి రానున్న ఎన్నికలకు ఎగ్జామ్ పేరుతో వసూళ్ళ కార్యక్రమం చేపట్టారన్నారు. అదనంగా 250 రూపాయలు ఫీజులు పెంచడాని వ్యతిరేకిస్తున్నామన్నారు. క్యాటగిరీల ప్రకారం నిరుద్యోగులకు ఫీజులను నిర్ణయించేలాగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న 15 లక్షల మంది ఉద్యోగులకు 25వేలతో డీఎస్సీ నీ ప్రకటించాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా కార్యవర్గ సభ్యులు యోగేంద్ర, తాలూకా కోశాధికారి నవీన్ కుమార్, నాయకులు తరుణ్, అల్లప్ప ,మధు తదితరులు పాల్గొన్నారు.



### రాహుల్ గాంధీ, మోడీకి

## క్షమాపణ చెప్పాలి

### భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా

**తాడిపత్రి మేజర్ న్యూస్:**

ఒరిస్సాలో జరుగుతున్న భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ ని వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తాడిపత్రి పట్టణ గాంధీ సర్కిల్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం శుక్రవారం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి వయసు పెరిగిన బుద్ధి పెరగలేదు అని నరేంద్ర మోడీ ఓబీసీ కులానికి కాదు అని చేసిన వ్యాఖ్యలు దేశంలోని ఓబీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ పాలన గురించి గానీ పరిపాలన గురించి గానీ మాట్లాడలేక ఆయన వ్యక్తిగత జీవితంపై ప్రతిసారి అనుచిత వ్యాఖ్యలు చేయడం కారణంగానే 2019లో మరొకసారి దేశ ప్రజలు మిమ్మల్ని భారతదేశపు అంచులకు పంపారు అని మండిపడ్డారు .కాంగ్రెస్ ముక్తభారత్ 2024లో సాకారం అవుతుందని ..2024 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీని భారత దేశ ప్రజలు బంగాళాఖాతంలో కలుపుతారని ఎద్దేవా చేశారు.. రాహుల్ గాంధీ వెంటనే నరేంద్ర మోడీ గారికి దేశంలో ఉన్న ఓబీసీ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా గ్రంథాలయ్ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, ఓబీసీ మోర్చా ఇంచార్జ్ రామాంజనేయులు ,ఓ బి సి మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అశోక్, జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవరాయుడు ,తాడిపత్రి అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి, వాణిజ్య సెల్ కన్వీనర్ శేష ఫణి, చెన్నా రంగనాయకులు, రాజశేఖర్రెడ్డి ,అనంత శివారెడ్డి, నరసింహా తదితరులు పాల్గొన్నారు.



# నులిపురుగులతో బడి పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపిస్తుంది

## జిల్లా ప్రోగ్రాం అధికారి రవిశంకర్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బడి పిల్లల్లో పురుగులు ఉన్నట్లయితే రక్తహీనత, పోషకాహార లోపం, శారీరిక మానసిక ఎదుగుదల లోపిస్తుందని జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవిశంకర్, డాక్టర్ సుజాత అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోనాలిసా, డాక్టర్ సర్దార్ వలి, ప్రధానోపాధ్యాయులు కె. టి రంగ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రవిశంకర్, డాక్టర్ సుజాత మాట్లాడుతూ 1 సంవత్సరం నుంచి 19 ఏళ్ల పిల్లలు నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ ఆల్బెండజోన్ 400 ఎంజి మాత్రల తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి రవిశంకర్, డాక్టర్ సుజాత, సర్పంచ్ మోనాలిసా, డాక్టర్ సర్దార్ వలి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ప్రతిరోజు స్నానం చేసి పరిశుభ్రంగా ఉండాలని, వారానికి ఒకసారి గోర్లు కత్తిరించుకోవాలని తెలిపారు. మల విసర్జన తర్వాత చేతుల శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు బి. నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎం సుకన్య, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు పంపిణీ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక నాయి బ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఇందుకు నాయి బ్రాహ్మణ డైరెక్టర్ శ్రీనివాసులు వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లా డుతూ నాయి బ్రాహ్మణులకు సంబంధించి సమస్యలపై పోరాడాలని తెలిపారు. అనంతరం జగన్ మోహన్ రెడ్డి అన్ని పథకాలు అందిస్తున్నారు కదా ఈసారి కూడా అతన్ని గెలిపించుకుంటే మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంజీవ రాయుడు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, అలవకుండా చందు పాల్గొన్నారు.

# హాజరత్ సయ్యద్ మసూద్ స్వామి ఘాజి ఉరుసుకు రూ. పది వేలు విరాళం

**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ స్వామి (ఘాజి) ఉరుసు కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శుక్రవారం పదివేల రూపాయలు విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, తెలుగు యువత మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, దాసరి వెంకటరమణ రాజు బాబు దండు సతీష్ రాయల్ ప్రసాద్ నాయక్, శీనాయక్, నరసింహా నాయక్, జంగం శెట్టి నవీన్, దండు ప్రకాష్, రంగస్వామి, పవన్ మల్లి ఖార్జున, ఐటిడిపి చాంపియన్ ముని, బాబావలి, శివ,శంకర్, తదితరులు పాల్గొన్నారు.



### ఆర్థిక బకాయిలు చెల్లించడంలో

# ప్రభుత్వం వైఫల్యం

## ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావలసిన ఆర్థిక బకాయిలను చెల్లించడంలో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు నరసింహులు విమర్శించారు. ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక ఉపాధ్యాయ భవన్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు జులై 2023 నుంచి వర్తించేవిధంగా 12 వ పిఆర్సీ అమలుచేయాలని రాష్ట్రవ్యాప్త ఉధ్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రప్రభుత్వం 12 వ వేతనసవరణ సంఘం కమీషన్ ను ఏర్పాటుచేసి ఆరు నెలలైనా కమీషన్ ఇంతవరకు భాధ్యతలు చేపట్టలేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ త్వరగా వచ్చే అవకాశం ఉందని వెంటనే ముఖ్యమంత్రి ఉద్యోగసంఘాలతో చర్చించి 30శాతము ఫిట్మెంట్ తో పిఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎపిజిఎల్ఐ ఋణాలను ,ఫైనల్ పేమెంట్ లను రెండు సంవత్సరాలుగా చెల్లించలేదన్నారు. ఆర్జిత సెలవుల బిల్లులను ట్రజరీలకు సమర్పించి రెండు సంవత్సరాలైనా నగదు చెల్లించలేదన్నారు. సంవత్సరాల తరబడి జాప్యం చేయడం వల్ల ఉద్యోగ,ఉపాధ్యాయులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సిపియస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామి నిచ్చి మాటతప్పడం ఉద్యోగులను మోసం చేయడమేనన్నారు. 20వేల పైగా మెగా డీఎస్సీని నిర్వహిస్తామని హామీ ఇచ్చి కేవలం 6000 ఖాళీలతో దగా దగాడిఎస్సి ప్రకటించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో, జిల్లా గౌరవ అధ్యక్షులు డి. ప్రభాకర్ అధ్యక్షుడు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య, భాస్కర్, సతీష్ ,జిల్లా కార్యదర్శి బి చెన్నకేశవులు రాష్ట్ర కౌన్సిలర్ బి హనుమప్ప వెంకట రమణ ,టి కృష్ణ తిప్పేస్వామి, ఆడిట్ కమిటీ కన్వీనర్ వన్నప్ప జిఓ కమిటీ కన్వీనర్ బాలా రామ్మోహన్ నాయకులు సంగప్ప ,సర్దార్ వలి, లక్ష్మీనారాయణ, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు ,ప్రత్యేక ఆహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగులతో జర జాగ్రత్త, ఆలస్యం చేస్తే ప్రాణాలకే ముప్పు

## వైద్యాధికారి వేణు కార్తికేయ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శుక్రవారం వైద్యాధికారి వేణు కార్తికేయ ఆధ్వర్యంలో మండలంలోని మొత్తం అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల యందు 10037 మంది విద్యార్థినీ విద్యార్థులకు నులిపురుగుల నివారించడం కొరకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య సిబ్బంది పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే కారణం అని సంవత్సరం పిల్లవాడి నుండి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారన్నారు. నులిపురుగులు, కొరడా పురుగులు, కొంకి పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు లాంటివి మన పొట్టలు చేరి అనేక రోగాలకు కారణం అవుతుంటాయి. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది ఫిబ్రవరి 10వ తారీఖున దేశవ్యాప్తంగా నేషనల్ డి వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) గా జరుపుకుంటామని తెలిపారు. అలాగే రక్తహీనత, ఆకలి మందగించడం, శారీరకంగా బలహీనులు కావడం, కడుపునొప్పి, వికారముగా ఉండడం, వాంతులు, విరోచనాలు, మలములో రక్తం రావడం, మానసిక ఆందోళన వంటి అనేక రకాల సమస్యలకు నులి పురుగులు కారణమవుతాయి. నులిపురుగుల గుడ్లు మలము ద్వారా బయటకు వచ్చి మట్టిని కలుషితం చేస్తాయని, ఈ గుడ్లు మట్టిలో లార్వాలుగా ఉంది చెందుతాయని అన్నారు. పిల్లలు మట్టిలో ఆడుకోవటం, చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం వలన ఈ గుడ్లు లార్వాలు లోపలికి చేరుకుంటాయని, పిల్లల్లో చేరిన లార్వాలు, గుడ్లు, క్రిములుగా వృద్ధి చెందుతాయని, ఎదిగిన నులిపురుగులు తిరిగి గుడ్లను ఉత్పత్తి చేసి పిల్లలకు అనారోగ్యం కలిగిస్తాయి. అందుకోసం ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవడంతో పాటు వైద్యుల సూచనకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలను క్రమం తప్పకుండా వెయ్యడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రధానంగా నులిపురుగుల భారి నుండి పిల్లలను కాపాడవచ్చు. రక్తహీనత, పోషకాహార లోపము వంటి సమస్యలు అధిగమించవచ్చు. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది. శారీరక, మానసిక పెరుగుదలతో పాటు వికాసం పెంపొందుతుంది. పనిచేయగలిగే సామర్థ్యం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శోభలత, పిహెచ్ఎన్ సరోజమ్మ, సూపర్వైజర్ లీలావతి మండలంలోని ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### గుంతకల్ పట్టణం కొత్త మున్సిపల్ కమిషనరైనా

# మా గోడు వినేనా?

## - జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసాపురం, పత్తికొండ పరిసర ప్రాంతాలకు భారీ వాహనాలు వెళ్లాలంటే ఉపయోగపడేటువంటి రహదారి మరీ ముఖ్యంగా స్మశాన వాటిక, వాల్మీకి నగర్, పురాతన శివాలయానికి వెళ్లాల్సినటువంటి రైల్వే మోరి కింద ఉన్న ప్రధాన రహదారి మురికి కూపంగా మారిందని జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ మురుగునీరు సరిగా వెళ్లే మార్గం లేక అక్కడ నిలబడిన మురుగునీరు వల్ల నిత్యం వందలాదిమంది ప్రజలు అస్తవ్యస్తులు పడుతున్న ఆ మురుగునీరులో పడి గాయాల బారిన పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా అటు వైపు వెళ్లే రహదారిలో ఒక్క స్ట్రీట్ లైట్ కూడా లేకపోవడం వల్ల రాత్రిపూట ఆ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు కూడా చేయడానికి తావిస్తోంది. గతంలో కూడా ఈ సమస్య గురించి అనేకసార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అప్పటికప్పుడు తూతూ మంత్రంగా తాత్కాలికంగా శుభ్రం చేయడం తప్ప, శాశ్వత పరిష్కారం చేయడం లేదు. కావున కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ అయినా తక్షణం వీధి దీపాలు మరియు పరిశుద్ధ సమస్యను తీర్చండి మహాప్రభో ప్రజల పక్షాన వాసగిరి మణికంఠ నిలదీశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను పరిష్కరించని పక్షాన జనసేన పార్టీనే చొరవ తీసుకొని శ్రమదానానికి పూనుకొని నిరసన వ్యక్తం చేస్తామని గట్టిగా హెచ్చరించారు. ఈ మురుగు నీరు వెళ్లే మార్గాన్ని పెద్ద ఎత్తున కాలనీవాసులు, జనసేన నాయకులు, జన సైనికులు సందర్శించి ఆ దీనస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు.



# గిరిజనులకు రక్షణ కవచంగా ఎస్టీ కమిషన్

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్

**శింగనమల/ అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గిరిజనులకు ఎస్టీ కమిషన్ రక్షణ కవచంగా ఉంటుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు. శింగనమల మండలం నాగులగుడ్డం తండాలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ పర్యటించారు. శుక్రవారం నాగులగుడ్డం తండాలో స్థానిక సమస్యలపై అధికారులు, ప్రజలతో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయా అంటూ ప్రజలందరినీ అడిగి తెలుసుకున్నామన్నారు. అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయని ప్రజలంతా ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు మా దృష్టికి వచ్చాయని, వాటన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జిల్లా కలెక్టర్, ఆర్డీవో ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు కమిషన్ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామంలో 2,000 మంది ప్రజలు జీవిస్తున్నారని, ఏదైనా అనారోగ్యం సంభవించి, వయసురీత్యా ఎవరైనా చనిపోయిన దహన సంస్కారాలు చేసుకునేందుకు స్మశాన వాటిక లేదని మా దృష్టికి తీసుకువచ్చారని, ఈ విషయమై తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా గ్రామానికి 1 ఒకరా 7 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని స్మశాన వాటిక కోసం కేటాయిస్తూ పొజిషన్ సర్టిఫికెట్ అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాగునీటి సమస్య, వ్యవసాయ భూమికి సంబంధించిన సమస్యలు మా దృష్టికి వచ్చాయని, సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి దశలవారీగా పరిష్కరించేందుకు కమీషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ప్రజాప్రతినిధుల కృషి ఎంతో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన ఎస్టీ కమిషన్ గిరిజనులకు ఎలాంటి సమస్య ఉన్న ప్రత్యక్షంగా వెళ్లి కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని అధికారుల ద్వారా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే నాగులగుడ్డం తండాకి వచ్చామని, ఎస్టీ కమిషన్ గిరిజనులకు, వారి కుటుంబాలకు రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా తాము పనిచేస్తున్నామన్నారు. గిరిజనులకు మంచి విద్య, వైద్యం, ఆర్థికంగా బలోపేతం చేయడం, చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి రంగాల వైపు నడిపించాలని ఎస్టీ కమిషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ సిహెచ్. ప్రమీల, సింగరాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గీతాబాయి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, తహసీల్దార్ శోభన్ బాబు, ఎంపీడీవో రమణ, సర్పంచ్, ఎంపీటీసీ, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



### నియోజకవర్గంలో బాలకృష్ణకు

# ఓటు అడిగే హక్కు లేదు

### పదేళ్లలో ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పండి ?

### విలేకరుల సమావేశంలో వైకాపా నాయకుల సూటి ప్రశ్న



**లేపాక్షి మేజర్ న్యూస్:** హిందూపురం నియోజకవర్గానికి గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ కు ప్రజలతో ఓటు అడిగే హక్కు లేదని లేపాక్షి వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షి లో వైకాపా నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే గత పది ఏళ్ల కాలంలో ఏడాదికి రెండు మూడు సార్లు నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్లేవారన్నారు .ఏ రోజు కూడా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించలేదన్నారు. తెలుగుదేశం పాలనలో తాను హిందూపురం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులేమిటో తెలపాలని సూటిగా ప్రశ్నించారు. నియోజకవర్గంలో టిడిపి నాయకుల ఇళ్లల్లో జరిగే పెళ్లిళ్లకు పేరంటాలకు వచ్చి వెళ్ళాడే తప్ప ప్రజల సమస్యలను తీర్చలేకపోయారన్నారు. కొందరు నాయకులు చెప్పిన మాటలకే విలువిస్తున్నాడు గాని నిజమైన ప్రజా సమస్యలను తెలిపిన వారి మాటలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణకు ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకోసమే ఇటీవల కాలంలో ఎమ్మెల్యే అతని భార్య వసుంధర దేవి నియోజకవర్గానికి వస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇటీవల లేపాక్షి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక నాట్యాలు ఎమ్మెల్యే భార్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఆ కార్యక్రమం ప్రజా సమస్యలను తీర్చాయా అని ఎద్దేవ చేశారు. బాలకృష్ణ సినిమాలకు ఇచ్చే ప్రాధాన్యత నియోజకవర్గపై దృష్టి సారించడం లేదన్నారు. గత పది ఏళ్లలో బాలకృష్ణ చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జడ్పిటిసి సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం ప్రాంతం హారీశ్రామికంగా చాలా వెనుకబడిందన్నారు. తెలుగుదేశం పాలనలో పారిశ్రామిక వాడను ఎందుకు అభివృద్ధి చేయ లేకపోయారు అని విమర్శించారు. ఆలయం నుండి లేపాక్షి కి పేరు వచ్చింది కానీ ఎమ్మెల్యే బాలకృష్ణ నుండి లేపాక్షి కి ఎటువంటి విలువలు రాలేదన్నారు. లేపాక్షి మండలానికి ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిందేమీ లేదన్నారు. అటువంటి అభివృద్ధి పనులు ఉంటే వెంటనే ప్రజల ముందు ఉంచాలనిఆయన పేర్కొన్నారు. లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో నియోజకవర్గానికి సినిమా షూటింగ్ లేని ఖాళీ సమయంలో చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారన్నారు. 2019లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తెలపాలని ప్రశ్నించారు. తమ నేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై లేనిపోని ఆరోపణలను చేయడం ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నారాయణస్వామి, అగ్రి బోర్డ్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, కోడిపల్లి సర్పంచ్ మంజునాథ్, చోళ సముద్రం ఉపసర్పంచ్ చంద్ర,నాయకులు లేపాక్షి చలపతి, నిసార్ మహమ్మద్,శంకర్ రెడ్డి, గలిబిపల్లి చలపతి, ఇర్ఫాన్, శ్రీరామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పుట్టపర్తిలో లోచర్ల పెద్దారెడ్డి విగ్రహం

# ఎత్తుకెళ్లిన దుండగులు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన వైకాపా నేత



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి సమీపంలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెనుక వైపున గల లోచర్ల పెద్దారెడ్డి కాలనీలో పెద్దారెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని వారు ఎత్తుకెళ్లారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వారు ఏడాదిన్నర క్రితం ప్రతిష్ఠించబడిన లోచర్ల పెద్దారెడ్డి విగ్రహాన్ని అక్కడ నుంచి తవ్వుకొని ఎత్తుకెళ్లారు. వైకాపా నాయకుడు లోచర్ల విజయభాస్కర్ రెడ్డి కొంతకాలంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పై అసమ్మతి వ్యక్తం చేస్తూ మాట్లాడుతున్న సమయంలో ఆయన తండ్రి పెద్దారెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై ఆందోళన నెలకొంది. పెద్దారెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేశారన్న వార్త ఈ ప్రాంతంలో కలకలం రేపింది. వచ్చే ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇవ్వరాదని లోచర్ల విజయభాస్కర్ రెడ్డి గత కొంతకాలంగా విలేకరుల సమావేశాలతో పాటు నియోజవర్గంలోని పలుచోట్ల అసమ్మతి సమావేశాలలో పాల్గొని గట్టిగా మాట్లాడుతున్నారు. అందులో భాగంగా గురువారం నల్లమాడలో జరిగిన అసమ్మతి సమావేశంలో లోచర్ల విజయభాస్కర్ రెడ్డి మరోసారి ఎమ్మెల్యే పై గళం ఎత్తారు. శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇస్తే ఖచ్చితంగా ఓడిస్తామని విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్న రోజే ఆయన తండ్రి పెద్దారెడ్డి విగ్రహాన్ని దుండగులు ఎత్తుకెళ్లడం కలకలం రేపుతోంది. పుట్టపర్తి నియోజకవర్గం లోని పలు మండలాలకు చెందిన వైకాపా నాయకులు నియోజవర్గంలో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ వచ్చే ఎన్నికలలో కొత్త వ్యక్తికి వైకాపా టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న సందర్భంలో ఇలాంటి ఘటన జరగడం సంచలనంగా మారింది. పోలీసులకు ఫిర్యాదు చేసిన వైకాపా నేత: తన తండ్రి లోచర్ల పెద్దారెడ్డి విగ్రహాన్ని గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వారు పెకలించి ఎత్తుకెళ్లారని వైకాపా నాయకుడు లోచర్ల విజయ భాస్కర్ రెడ్డి పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. విగ్రహం ఆనవాళ్లు కనిపించకుండా ధ్వంసం చేసి ఉంటారని, దీని వెనుక స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హస్తం ఉంటుందని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయంగా తాను ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో ఏడాది నుంచి విభేదించానని, అందులో భాగంగా గురువారం నల్లమాడలో శ్రీధర్ రెడ్డి కి వ్యతిరేకంగా జరిగిన సమావేశంలో పాల్గొన్నానని వీటిని దృష్టిలో ఉంచుకొని పెద్దారెడ్డి కాలనీ ఉనికే లేకుండా చేయాలని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేస్తున్నాడన్నారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనలేక భయభ్రాంతులకు గురి చేయాలని, బెదిరించి నన్ను లొంగ తీసుకోవడానికి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు. పెద్దారెడ్డి విగ్రహం ధ్వంసం వెనుక ఎవరన్నా పోలీసులు విచారణ జరిపి నిందితులను అరెస్టు చేయాలని కోరుతూ వారికి వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తులో నాపై భౌతిక దాడులకు పాల్పడే అవకాశం కూడా ఉందని నాకు రక్షణ కల్పించాలని విజయ భాస్కర్ రెడ్డి పోలీసులను కోరారు.



# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని ప్రభుత్వ.ప్రైవేట్ పాఠశాల నందు నులి పురుగుల నివారణ కొరకు ప్రభుత్వం నిర్దేశించిన సూచనల మేరకు శుక్రవారం రెడ్డిపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గనే నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది భాగంగానే మండల వ్యాప్తంగా ఒకటి నుండి 19 సంవత్సరాలు పిల్లలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలవ్యాప్తంగా 77 29 మంది ఉన్నారని 74 59 మందికి ఆల్బెండజోల్ నులి పురుగుల నివారణ కోసం విద్యార్థులకు పంపిణీ చేసినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలి పారు. ఈ ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామాంజ నేయులు, అన్ని గ్రామాల ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్త లు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వాలంటీర్స్

## మండిపడ్డ కొత్తపల్లి మల్లికార్జున



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఎలక్షన్ కమిషన్ నిబంధనలను వాలంటీర్లు ఉల్లంఘించారంటూ తాడపత్రి పట్టణ 3వ వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మండిపడ్డారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూ ఓటర్ల జాబితా సమగ్ర సవరణ సహా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి విధుల్లోనూ వాలంటీర్ల సేవలు వినియోగించొద్దని ఎక్కడా వారి ప్రమేయం ఉండకూడదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది అన్నారు. అయితే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి పట్టణంలో పలు వార్డులలో వాలంటీర్లు ఓటర్ల వెరిఫికేషన్లు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ వైయస్సార్ పార్టీకి సహకరించాలని లేనిపక్షంలో పథకాల రద్దు చేస్తామని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కౌన్సిలర్ మల్లికార్జున ఆరోపించారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ గుర్రం రవికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షెక్షావలి, లచ్చి పాల్గొన్నారు.

### వీధిలైట్లు వెలగక అంధకారంలో

# దొమ్మర గుడిసెల కాలనీ

**సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్**

మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి దొమ్మరి గుడిసెల కాలనీలో వీధిలైట్లు వెలగక అంధకారంలో ఉన్నామని ఆ కాలనీవాసులు తెలిపారు. శుక్రవారం కాలనీవాసులు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా వీధిలైట్లు వెలగక పోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. చిన్నపిల్లలు సాయంత్రం ఆరు గంటల తర్వాత బయటకు రావాలంటే విష సర్పాలతో భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు కానీ, పురపాలక శాఖ అధికారులు కానీ స్పందించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సమీపంలోనే విద్యుత్ శాఖ కార్యాలయం ఉన్నప్పటికీ వీధిలైట్లకు విద్యుత్ లేకపోవడంతో దొమ్మర గుడిసెల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 40 కుటుంబాలు దొమ్మర గుడిసెల కాలనీలో నివసిస్తున్నామన్నారు. అటువైపు కొండ గుట్టలు ఇటువైపు ప్రధాన రహదారి ఉండడంతో రాత్రి సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనలకు గురవుతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# లివ్ ఇన్ ఎ హెల్తీ స్పేస్ పోటీలలో ప్రపంచ ఛాంపియన్లుగా శ్రీ చైతన్య విద్యార్థులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అమెరికా కు చెందిన నాసా నేషనల్ స్పేస్ సొసైటీ వారు ప్రపంచ వ్యాప్తంగా 12 నుండి 18 సంవత్సరాల విద్యార్థులకు స్పేస్ సెటిల్మెంట్లో అగ్రికల్చర్ మాడ్యూల్ డిసైన్ మీద మొదటిసారిగా నిర్వహించిన "లివ్ ఇన్ ఎ హెల్తీ స్పేస్" డిసైన్ కంపిటేషన్లో శ్రీ చైతన్య విద్యార్థులు వరల్డ్ ఛాంపియన్ గా నిలిచారాని శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియచేసారు. శుక్రవారం స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతపురం జోన్ కు చెందిన గుంతకల్ -1 మరియు తాడిపత్రి బ్రాంచ్ కు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ సత్తా చాటరాని అన్నారు, తాడిపత్రి బ్రాంచ్ నుండి 6వ తరగతికి చెందిన స్. భావేష్, గుంతకల్ -1 బ్రాంచ్ నుండి 9వ తరగతి కి చెందిన మల్లేశ్వరి, మెహదియా, యశ్వంత్, శ్రీ సుమిత్ మరియు 8 వ తరగతికి చెందిన శ్రావ్య ఈ పోటీలలో పాల్గొని ఘనవిజయం సాధించారాని తెలియచేసారు. తాడిపత్రి బ్రాంచుకు చెందిన ఆర్బిట్ గ్రో అనే ప్రాజెక్ట్ కు మరియు గుంతకల్ బ్రాంచ్ నుంచి అగ్రి ఒపులెన్స్ అనే ప్రాజెక్టకు విద్యార్థులు ఎంపిక అవ్వడం ఆనందంగా ఉంది అని అన్నారు ఈ సందర్బంగా విద్యార్థులను భోకెలు ఇచ్చి మిఠాయిలు అందచేసి అభినందనలు తెలియచేసారు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియచేసారు. కృషి,పట్టుదల ఉండటంతో పాటు ఉపాధ్యాయుల అత్యుత్తమ శిక్షణతో ఇలాంటి ఘన విజయాన్ని శ్రీ చైతన్య విద్యార్థులు ఎన్నో అందుకున్నారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ విశ్వనాథ్, వీరేష్ బాబు, బాబు కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ నాయుడు, తిరుమలేష్, శ్రీనివాసులు, నాగభూషణం, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు...

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో బడి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం రాకెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించగా ఈ కార్యక్రమానికి పెన్నహోబిలం ఆలయ కమిటీ చైర్మన్ యం. అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి షఫీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. చేతుల శుభ్రత, గోర్లు కత్తిరించుకోవడం, మరుగుదొడ్ల వినియోగం, పోషకాహారం మొదలగు అంశాలపై బడి పిల్లలకు దిశా నిర్దేశం చేశారు. చేతులు శుభ్రత పై విద్యార్థుల చేత ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డాక్టర్ వెంకటేష్ నాయక్, పెన్నహోబిలం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అశోక్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో దాదాపు 90 శాతం బడి పిల్లలకు నులిపురుగుల నివారణ గుళికలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం పద్మావతి, సి. ఓ భగవాన్ దాస్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్ తో

# కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

## రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ను విజయవంతం చేసి బుద్ధి చెప్పాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్లో కార్మిక,రైతు,ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ ల అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య,రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసురత్నం,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున,చంద్రశేఖర్ రెడ్డి,రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు,కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్ళాయ్ స్వామి,వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి క్రిష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నగర కార్యదర్శి జానకి వారి సలహాలు,సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కార్మికుల,రైతు సమస్యలు పరిష్కరించకపోవడం వలన కార్మిక,రైతు సంఘాలు కలిసి దేశవ్యాప్త అనేక ఆందోళనలు నిర్వహించిన ఏ ఒక్కటి పరిష్కరించలేదన్నారు,కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని లెక్కలు చెబుతున్నాయని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ మధ్యనే కనీస వేతనాన్ని 24 వేలు చేసిందని ఎక్కడాకూడా అములుకావడం లేదన్నారు,రైతులు బాగుపడాలంటే వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలన్నారు,కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్లకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలన్నారు,అవట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు,రైతు నల్లచట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు,నూతన విద్యావిధానంలో చాలా లొసుగులు ఉన్నాయ్ కాబట్టి వెంటనే ఎన్ఈపి ని వెంటనే రద్దు చేయాలన్నారు.రైతులకు రుణ మాఫీ చేసి కేరళ తరహాలో ఉపశమన చట్టం చేయాలన్నారు,ఇతర డిమాండ్ల సాధనకు ఫిబ్రవరి 16 న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె-గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి కార్మిక,రైతు,ప్రజా సంఘాలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను మమేకం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్పయాదవ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి, ఏఐటియుసి జిల్లా నాయకులుగోవింద్, శ్రీనివాసులు, రాజు, నాగవేణి, శివకృష్ణ, వెంకటేష్, అక్బర్, నారాయణ, నాగరాజు, నాగేంద్రబాబు, నాయకులు వెంకటనారాయణ, నాగరాజు, తిరుమలేసు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికి క్వింటాకు రూ.2 వేలు బోనస్ ప్రకటించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

రైతుల పండించిన పత్తి పంటకు కింటాకు రూ.2 వేలు అదనంగా ప్రకటించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.జిల్లాల గత రెండు సంవత్సరాలుగా పత్తి సాగు విస్తీర్ణం బాగా పెరుగుతుందని, గత ఖరీఫ్ లో సుమారు 80 వేల ఎకరాల్లో పత్తి సాగు అయిందన్నారు. వర్షాలు సకాలంలో రాకపోవడంతో పత్తి సాగు విస్తీర్ణం బాగా తగ్గిందని, గత రెండు సంవత్సరాల ముందు పత్తి ధర బాగా ఉండటంతో జిల్లాలో రైతులు పత్తి సాగు చేసి అప్పులు తీర్చుకొని కుటుంబం జీవనం సాగించుకోవాలని ఆశగా ఎదురు చూశారన్నారు. కానీ పత్తి దిగుబడి తగ్గడం దీనికి తోడు మద్దతు ధర కూడా ఆశించినంత లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దీంతో దళారీలు సిండికేట్ అయి రూ.5 వేల నుండి 6000 రూపాయలుకు మాత్రమే పత్తి కొనుగోలు చేయడంతో రైతులకు గిట్టుబాటు గాక గత రెండు సంవత్సరాల సాగు అయిన పత్తి పంట ఇళ్లల్లోనే నిల్వ చేసుకొని తీవ్ర ఇబ్బందులు పడుతూ అప్పుల భారం పెరిగి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల దగ్గర ఉన్న మొత్తం పత్తిని ప్రస్తుతం ఉన్న మద్దతు ధర 7020 కి అదనంగా 2000 రూపాయలు బోనస్ ప్రకటించి కొనుగోలు చేసి పత్తి రైతులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.



# జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని ఓరువాయి గ్రామ సచి వాలయం లో శుక్ర వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంను అధికారులు నిర్వ హించారు. వైద్యులు ఐ అలేఖ్య, లతా, లావ ణ్యలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిం చారు. 410 మందికి ఓపీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్ర మంను వినియోగిం చుకోవాలని తెలిపారు. కార్యదర్శి గోపీనాథ్. సి.ఎచ్ వో రామ చంద్రా రెడ్డి, సూపర్ వైజర్ సుధాకర్, ఫార్మసిస్ట్ చిన్నయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, ఏఎన్ఎంలు రోజా, షరీఫా, సరస్వతి, తస్లీమ్, భాను, హరిత, నస్రీన్, సూర్య నారాయణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, నారాయణ, భారతి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జగనన్నకు రుణపడి ఉంటాం..

### మండల డీలర్ల సం ఘం అధ్యక్షులు ఎర్ర గుండ్ల కొండారెడ్డి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** ఎన్నో సంవత్సరా లుగా డీలర్లు ఎదు ర్కొంటున్న సమస్య లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి డీలర్ల సంక్షేమానికి దాదాపు 23 కోట్ల రూపాయలు నిధులు చెల్లించడంతో మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, ప్రభు త్వానికి, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి, డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా డీలర్ల సంఘం మండల అధ్యక్షులు కొండారెడ్డి మాట్లాడు తూ పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తు న్న డీలర్లు సమస్యల ను ప్రభుత్వం గుర్తించి వివిధ రూపాలలో డీలర్లకు ఏకంగా 23 కోట్ల రూపాయలు కమిషన్ రూపంలో చెల్లించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా డీలర్లు కరో నా సమయంలో ప్రాణా లు తెగించి నిరుపేదల కు నిత్యవసరకులు అందించడంలో డీలర్లు కీలక పాత్ర పోషించా రని కరోనా సమయం లో డీలర్లు తమ ప్రాణాలను సైతం పక్కనపెట్టి సేవలందిం చారని వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏనుడు లేని విధంగా డీలర్లకు పాలుతోషకం ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. భవిష్యత్తులో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి జగన న్నకు రుణపడి ఉంటా మని ఆయన తెలిపారు.

## యంగ్ ఇండియా రెఫరెండంకు విద్యార్థుల నుంచి భారీ స్పందన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా యంగ్ ఇండియా రెఫరెండం శుక్రవారం




నిర్వహించారు. అనంతపురంలో మూడు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా ఎస్కే యూనివర్సిటీ లో బ్యాలెట్ పేపర్స్ ను లెక్కించారు. ఈ సందర్భంగా ఐసా జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విద్య ఉపాధి విధానాలపై నిర్వహించిన ఈ రిఫ్రెండ్డంలో విద్యార్థులు పెద్ద ఎత్తున నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్య ఉపాధి పై విధానాలపై పూర్తిగా వ్యతిరేకించారన్నారు. ఇప్పటికే రాష్ట్రాలకు బలవంతంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేశారన్నారు. మూడు రోజులపాటు అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ జేఎన్టీయూ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నందు నిర్వహించిన ఈ రెఫరెండం లో విద్యార్థులు తమ అభిప్రాయాన్ని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలిపారు. ఈ రెఫరెండం లో 4516 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసా యూనివర్సిటీ కార్యదర్శి రాజు నాయక్ వైస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ నాయకులు మనోహర్, నరేష్ ,ఆనంద్ ,భాను యమన్న తదితరులు పాల్గొన్నారు

## రబి సాగు 15 లోగా నమోదు చేసుకోవాలి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని రైతులు రబిసీజన్లో సాగు చేసిన పంటల వివరాలను 15వ తేదీ లోగా ఈ క్రాప్ చేయిం చుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనర సింహ తెలిపారు. ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన కంది పంటను క్వింటాలు 3800 చొప్పున మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఆయన అన్నారు. కంది పంట సాగు చేసిన రైతులు వారి వివరాలను స్థాని క రైతు భరోసా కేంద్రాల లో నమోదు చేసుకోవా లన్నారు. ఈ క్రాప్ ద్వారా పంట నమోదై న రైతుల నుండి మాత్రమే కందులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల వలన పిల్లలకు ఎంతో ఆరోగ్యం.

### జిల్లా వైద్యాధికారి.

**సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :**

ఆల్బెండజోల్ మాత్రాలను పిల్లలకు వేయడం వలన ఎంతో ఆరోగ్యమని జిల్లా వైద్యాధికారి ఎస్ వి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. జాతీయ నులిపుబి నిర్మూలన కార్యక్రమంలో ప్రతి సంవత్సరము ఫిబ్రవరి మరియు ఆగష్టు నెలలో 19 సం" పిల్లలకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు , అంగన్వాడీ కేంద్రలలో ఈ కార్యక్రమము జరుగుతుందనీ 1-2 సం" పిల్లలకు 200%ఎస్త్ర% అంటే 1/2 మాత్ర ఆల్బండజోల్ మాత్రలు మరియు 2 - 19 సం" పిల్లలకు 400%ఎస్త్ర% అంటే ఒక అల్బెన్డజోల్ మాత్రలు వేయాలని, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల నులి పురుగుల నిర్మూలన జరిగి రక్తహీనత నివారణ, పోషక ఆహారలోపం మెరుగుపడుతుందనీ, ముఖ్యముగా పిల్లలలో నీరసంగా ఉండడం, పోషక ఆహార లోపల ఆందోళన, కడుపునొప్పి, వికారము, వాంతులు విరేచనాలు బరువు తగ్గడం,చదువుపై ఏకాగ్రత లేక పోవడం, జరుగుతుంది. దీని కంతటికీ కారణం రక్తహీనత ఆల్బండాజోల్ మాత్రలు మన ప్రగుల్లోని అన్ని రకాల నులిపురుగులను చంపేస్తాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా 5050 పాఠశాలలలో మొత్తం



374171 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అందజేస్తాము. 9వ తేదీ స్కూళ్లకు రాని పిల్లలకు తుది విడత 16న న ఎం ఓ పి-యూపీ ద్వారా మాత్రలు అందజేస్తాము. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాల యందు 461 మంది విద్యార్థులకు గాను 371 మందికి మాత్రలు మింగించారు. అదే విధంగా మాత్రలు వేసుకున్న తర్వాత ఏదైనా ఏ చిన్నపాటి రుగ్మత తలెత్తినా వెంటనే గ్రమ, వార్డు సచివాలయ ఏఎన్ఎం, ఆశా వర్క తన్ను సంప్రదించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమములో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి , స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నివేదిత , డెమో బాబాఫకృద్దీన్ డిపిఎమ్ఓ కే.సి.నాయక్ గారు,కో- ఆర్డినేటర్ రాజేష్ వైద్యాధికారి డాక్టర్ జోష్నా, సి హెచ్ ఓ నగేష్, సీడీపీఓ గాయత్రి,వైద్య సిబ్బంది,పాఠశాలా సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన ల్యాబ్ టెక్నీషియన్ సభ్యులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

డిస్ట్రిక్ట్ ప్రైవేట్. లాబ్ టెక్నీషియన్స్, ఓనర్స్ అసోసియేషన్ తరపున శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కి ప్రైవేట్ లాబ్స్ మీద జరుగుతున్న కొత్త కొత్త నిర్ణయాలు తీసుకొనుచున్న గవర్నమెంట్ నిబంధనలు బేసిక్ లాబ్స్కు నిబంధనలు సడలించాలని మరియు పక్క స్టేట్ వారు తీసుకొన్న నిబంధనల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కొనసాగించాలని కోరుచున్నాము. భవిష్యత్తులో ప్రైవేట్ లాబ్స్ వారికి కూడా శిక్షణ ఇచ్చి ముందుకు కొనసాగించాలని కోరడమైనది. అదేవిధంగా ఈ కొత్త నిర్ణయాలు కొనసాగిస్తే కొన్ని వేలవేల లాబ్ లు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డున పడే అవకాశం ఉందని తెలియ చేయడమైనది. ఈ కార్యక్రమములో జిల్లా ప్రెసిడెంట్ విల్సన్ మరియు నాగేంద్ర , వైస్ ప్రెసిడెంట్,రామ మోహన్ రెడ్డీ, చంద్రన్న , ధనుంజయ, మరియు భాష మొదలైన వారు పాల్గొనడం జరిగింది.